Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 128, పేజీలు - 08

శనివారం, జూలై 29, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

## సిట్టింగ్‌లకే సీట్లివ్వాలని
# విపక్షాల సవాళ్లు



**- కేసీఆర్ ఏం చేయబోతున్నారు..?**

- సిట్టింగులలకే టిక్కెట్లపై కేసీఆర్ డైలమా..?
- సిట్టింగ్‌లకే సీట్లివ్వాలని రేవంత్ సవాళ్లు ఎందుకు..?
- ప్రజా వ్యతిరేకత పెరిగిపోయిన ఎమ్మెల్యేల్ని కేసీఆర్ ఇంకా భరిస్తారా..?
- ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారు..?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దమ్ముంటే సిట్టింగ్‌లకే సీట్లివ్వాలన్న సవాల్ ఇటీవలి కాలంలో బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ కు ఇతర పార్టీల నుంచి ఎక్కువగా వస్తోంది. దీనికి రెండు కారణాలు ఉన్నాయి. తమ సవాల్ ను స్వీకరించి సిట్టింగ్‌లను కొనసాగిస్తే వారిపై ఉన్న ప్రజా వ్యతిరేకతతో బీఆర్ఎస్ పార్టీకి నష్టం జరుగుతుంది. అదే సిట్టింగ్ ఎమ్మెల్యేల్ని మార్చేస్తే వారు రెబల్స్ గా మారి బీఆర్ఎస్‌కు నష్టం చేస్తారు. విపక్ష పార్టీల వ్యూహం ఇదే. మరి బీఆర్ఎస్ చీఫ్ ఎలా కౌంటర్ ఇవ్వబోతున్నరు..?

### ప్రభుత్వ వ్యతిరేకతను డీల్ చేసే

### కసరత్తులో కేసీఆర్

సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీకి ప్రధాన సవాల్ అసంతృప్తి. ఎంత ఎక్కువ కాలం అధికారంలో ఉంటే ప్రజల్లో అంత ఎక్కువ అసంతృప్తి కనిపిస్తుంది. ఇప్పుడున్న రాజకీయాల్లో ఓ ప్రభుత్వం మూడో సారి గెలవడం అంటే చిన్న విషయం కాదు. అసంతృప్తి బయటకు కనిపించాలనేం ఉండదు. రాజకీయ వర్గాల విశ్లేషణల ప్రకారం.. ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి అనేది కనిపిస్తే ఎన్నికల నాటికి అది తగ్గే అవకాశం లేదు. ఎన్ని ఉచిత హామీలు ఇచ్చినా.. అమలు చేయడం ప్రారంభించినా ప్రభుత్వాన్ని కాపాడుకోవడం కష్టం. పైగా తమను మరోసారి ఇలాంటి పథకాలపేరుతో మాయ చేయాలనుకుంటున్నారని మరింత ఆగ్రహం వ్యక్తం చేస్తారు. అది ఓట్ల రూపంలో కనిపిస్తుంది. అదే సమయంలో ఎమ్మెల్యేలపై అసంతృప్తి ఉంటే మాత్రం ప్రభుత్వాన్ని కాపాడుకోడానికి అవకాశం ఉంటుంది. ప్రజలకు దూరమైన ఎమ్మెల్యేల్ని దూరం పెట్టి కొత్త అభ్యర్థులను రంగంలోకి దించడం ద్వారా వీలైనంత వరకూ అసంతృప్తిని తగ్గించి.. ఓట్ల కోతను అడ్డుకునే అవకాశం ఉంటుంది. కానీ ప్రభుత్వంపై అసంతృప్తిని తగ్గించడం ఎంత కష్టమో ప్రజల్లో పలుకుబడి కోల్పోయిన ఎమ్మెల్యేల్ని మార్చడం అంతే కష్టం. ఎందుకంటే వారు రెబల్ గా

6లో ▶

## దేశీయ కంపెనీలకు
# గుడ్‌న్యూస్



- భారత కంపెనీలు ఇక విదేశీ ఎక్ఛేంజిలు, అహ్మదాబాద్ ఐఎఫ్ఎస్‌సీలో నేరుగా లిస్టింగ్
- త్వరలో అందుబాటులోకి రానున్నట్లు కేంద్ర ఆర్థికమంత్రి వెల్లడి
- 2020లో ప్యాకేజీకి ఆమోదం తెలిపినప్పటికీ, నోటిపై కాని నిబంధనలు

**ముంబై (ప్రశ్న న్యూస్)** భారతీయ కంపెనీలు ఇక విదేశీ ఎక్ఛేంజిలు, అహ్మదాబాద్‌లోని ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్ (ఐఎఫ్ఎస్‌సీ)లో నేరుగా లిస్టింగ్‌కు వెళ్లవచ్చని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం తెలిపారు. త్వరలో ఈ వెసులుబాటు అందుబాటులోకి రానుంది. దేశీయ కంపెనీలకు ఇది కచ్చితంగా శుభవార్తే. అంతర్జాతీయ మార్కెట్లలోని వివిధ ఎక్ఛేంజిల్లో భారత కంపెనీలు నేరుగా లిస్ట్ అయితే ఆయా కంపెనీలకు విదేశీ నిధులు పొందడానికి వీలు కలుగుతుంది. 2020 మేలో కరోనా సమయంలో కేంద్రం ఆమోదించిన ప్రత్యేక ప్యాకేజీలో ఇది కూడా ఉంది. అయితే నిబంధనలను నోటిఫై చేయలేదు. త్వరలో దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. మరికొన్ని వారాల్లో దీనికి సంబంధించి విధివిధానాలు ఖరారు కానున్నాయి. ముంబైలో జరిగిన కార్పొరేట్ డెట్ మార్కెట్ డెవలప్‌మెంట్ ఫండ్ ఆవిష్కరణ కార్యక్రమంలో నిర్మల మాట్లాడారు. విదేశాల్లో దేశీయ కంపెనీల సెక్యూరిటీలను నేరుగా లిస్టింగ్ చేసే సదుపాయం అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. ఐఎఫ్ఎస్‌సీలోనూ లిస్టెడ్, అన్ లిస్టెడ్ కంపెనీలు నేరుగా లిస్ట్ అయ్యే అవకాశాన్ని కల్పించనున్నట్లు చెప్పారు. దీంతో విదేశీ నిధులు సమకూర్చుకోవడంతో పాటు మంచి వాల్యుయేషన్ కు అవకాశముందన్నారు. దేశీయ కంపెనీలకు మొదట ఐఎఫ్ఎస్‌సీలో అనుమతిచ్చి, ఆ తర్వాత ఏడెనిమిది ఎంపిక చేసిన దేశాల్లోని స్టాక్ ఎక్ఛేంజిలకు అనుమతిస్తారని

6లో ▶

## ఔటర్ పోరులో
# బీఆర్ఎస్‌పై గెలుపు

**- ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌లోని నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డుపై సాగుతున్న వ్యవహారంలో అధికార బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గెలిచారు. ఔటర్ రింగ్ రోడ్డును ముంబాయికి చెందిన ఓ ప్రైవేట్ సంస్థకు ప్రభుత్వం లీజుకు ఇచ్చిన నేపథ్యంలో అందులో గుడుపుఠాణి దాగి ఉందని రేవంత్‌రెడ్డి ఆరోపిస్తున్నారు. మొదట్లో ఈ ఔటర్ తుట్టెను దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు కదిపారు. అయితే తర్వాత ఏమైందో తెలియదు గాని చప్పున చల్లారి పోయారు. వెంటనే సీన్‌లోకి రేవంత్‌రెడ్డి ఎంటర్ అయ్యారు. ఈ వ్యవహారాన్ని తవ్వడం

6లో ▶

# భారీ వర్షాలపై సమీక్ష

**- 5 జిల్లాల కలెక్టర్లకు అలర్ట్**

- ఏపీలో పలు జిల్లాల్లో భారీ వర్షాలు, వరదలు
- అనేక ప్రాంతాల్లో ముంపుకు గురైన గ్రామాలు
- ప్రతి కుటుంబానికి రూ.2 వేలు ఇవ్వాలన్న సీఎం జగన్
- దెబ్బతిన్న ఇళ్లకు రూ.10 వేల చొప్పున చెల్లించాలని ఆదేశం
- ముంపు బాధితులకు 25 కిలోల బియ్యం ఇవ్వాలని వెల్లడి



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో వర్షాలు, నదుల్లో వరద ప్రవాహం, సహాయ పునరావాస కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లతో సీఎం వైయస్.జగన్ ఇవాళ క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇందులో కలెక్టర్లను అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. గోదావరితో పాటు ఇతర నదుల్లో వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని, ప్రజలు వర్షాలు, వరదల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

6లో ▶

## చేసిన అప్పులు, కట్టిన ఇళ్లపై
# శ్వేతపత్రం విడుదల చేయాలి

**- జగన్ సర్కార్‌కు పురందేశ్వరి డిమాండ్**



**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన అప్పులకు కట్టిన ఇళ్లకు శ్వేతపత్రం విడుదల చేయాలని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి డిమాండ్ చేశారు. ఏపీ బీజేపీ జోనల్ కమిటీ సమావేశాల్లో భాగంగా ఆమె విశాఖలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా అక్కడ మీడియాతో మాట్లాడారు. తమ జేబులు నింపుకోడానికి ఏపి పాలకులు పాకులాడుతున్నారని మండిపడ్డారు. చేసిన అప్పులు, కట్టిన ఇళ్ళపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం జారీ చేయాలని డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వం అనధికారికంగా రూ. 4 లక్షల 74 వేల కోట్లు అప్పులు చేసిందని ఆ భారాన్ని ప్రజలపై రుద్దుతోందని ఆమె ఆరోపించారు. విశాఖకు కేంద్ర ప్రభుత్వం లక్షా 57 వేల ఇళ్లు ఇచ్చిందని, ఏపిలో జగన్ ప్రభుత్వం పేదలకు ఎన్ని ఇళ్లు కట్టించి ఇచ్చిందో శ్వేత పత్రం విడుదల చేయాలని పురంధేశ్వరి డిమాండ్ చేశారు.ఏపికి బీజేపీ ఏమీ

6లో ▶

# పోలవరానికి జగనే శని

**- చంద్రబాబు పవర్ ఫుల్ ప్రజంటేషన్**

- రాష్ట్రంలోని జల ప్రాజెక్టులపై ప్రభుత్వంపై చంద్రబాబు విమర్శలు
- పోలవరం ప్రాజెక్టుపై మీడియా సమావేశం
- దుర్మార్గుడు, మూర్ఖుడు అంటూ సీఎం జగన్ పై విమర్శలు
- పోలవరంను సర్వనాశనం చేశాడని మండిపాటు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్టును సీఎం జగన్ మోహన్ రెడ్డి అహంకారంతో నాశనం చేశారని టీడీపీ అధినేత చంద్రబాబు మండిపడ్డారు. అమరావతిలోని టీడీపీ ఆఫీసులో పోలవరం ప్రాజెక్టుపై ప్రభుత్వ తీరుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రభుత్వం తీరు వల్ల ప్రాజెక్టు పడకేసిందన్నారు. పోలవరం పునరావాసానికి టీడీపీ హయాంలో రూ. 4114 కోట్లు ఖర్చు పెట్టినట్టు తెలిపారు. వైసీపీ హయాంలో నిర్వాసితుల కోసం కేవలం రూ. 1890 కోట్లే ఖర్చు చేశారని చంద్రబాబు పేర్కొన్నారు. పోలవరం నిర్వాసితులకు ఎకరానికి రూ. 19 లక్షలు ఇస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కారన్నారు. పరిహారం ఇవ్వకపోగా లబ్దిదారుల జాబితా మార్చి అవకతవకలకు పాల్పడ్డారన్నారని

6లో ▶

# ఆగస్టు 3 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

- కీలక బిల్లులు ఆమోదించే అవకాశం
- రాష్ట్ర ప్రగతిపై చర్చించే అవకాశం
- ఈ నెల 31న కేబినెట్ భేటీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు ముహూర్తం ఖరారు అయింది. ఆగస్టు 3 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదే రోజు శాసనసభతో పాటు శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. నవంబర్‌లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా ఎన్నికలకు ముందు ఇవే చివరి అసెంబ్లీ సమావేశాలు కావడంతో ఆసక్తి నెలకొంది. దీంతో ఈ సమావేశాల్లో రాష్ట్ర ప్రగతి, తొమ్మిదేళ్లల్లో ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల వల్ల రాష్ట్రం అభివృద్ధి చెందిన తీరు గురించి చర్చించాలని ప్రభుత్వం చూస్తోంది. అయితే ప్రతిపక్షాలు ఈ అసెంబ్లీ సమావేశాలను తమకు అనుకూలంగా

6లో ▶

## ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో
# కీలక పరిణామం

- ఎమ్మెల్సీ కవిత పిటిషన్‌పై సుప్రీం విచారణ
- కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశాలు



**న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశంలో సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈడీపై దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు పరిగణలోకి తీసుకుంది. శుక్రవారం రోజు విచారణ జరిగిన సుప్రీం ధర్మాసనం మహిళను విచారణ కోసం ఈడీ కార్యాలయానికి పిలిపించవచ్చా లేదా అన్న అంశాన్ని పరిశీలిస్తామని స్పష్టం చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదుల్ని ఆదేశించింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కార్యాలయానికి రావాలంటూ ఈడీ తనకు పంపిన సమన్లను రద్దు చేయాలని ఎమ్మెల్సీ కవిత సుప్రీం కోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. మహిళలను దర్యాప్తు సంస్థల ఆఫీసుల్లో ఎలా ప్రశ్నిస్తారని ఇంట్లోనే విచారించాలన్న విషయాన్ని

6లో ▶

# ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం

- భారీ వర్షాలపై తెలంగాణ హైకోర్టులో పిల్
- ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించిన హైకోర్టు
- సోమవారంలోపు పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రాన్ని భారీ వర్షాలు ఓ కుదుపు కుదిపేశాయి. ఓ రకంగా చెప్పాలంటే జలవిలయమే సృష్టించాయని చెప్పాలి. అలాంటి వర్షాలపై హైకోర్టులో పిల్ దాఖలైంది. సీనియర్ నేత డాక్టర్ చెరుకు సుధాకర్‌తో పాటు శ్రావణ్ కుమార్ హైకోర్టులో వర్షాలపై పిటిషన్లు దాఖలు చేశారు. అయితే

6లో ▶



## పిట్టలదొర పాలన
# ఇలాగే ఉంటుంది

**- సీఎం కేసీఆర్ పై షర్మిల విమర్శలు**

- వర్షాలు తగ్గాక చుట్టం చూపుగా హెలికాప్టర్లో చక్కర్లు కొడతారని విమర్శ
- డల్లాస్, ఇస్తాంబుల్, లండన్ అంటూ కల్లబొల్లి మాటలు చెప్పారని ఆగ్రహం
- ఇప్పుడు వరదల్లో జనాన్ని నిండా ముంచారని షర్మిల వ్యాఖ్యలు



6లో ▶

# భద్రాచలం వద్ద ఉగ్ర గోదావరి

**- చివరి హెచ్చరిక జారీ**

6లో ▶

- 53.1 అడుగులకు చేరుకున్న గోదావరి నీటిమట్టం
- నీటమునిగిన భద్రాచలం స్నానఘట్టాల ప్రాంతం
- పలు గ్రామాల మధ్య నిలిచిపోయిన రాకపోకలు



# శ్రీశైల దేవస్థానంలో శ్రావణమాసం పర్వదినాలలో

## ఆర్జిత అభిషేకాలు నిలుపుదల చేసిన ఈఓ ఎస్ లవన్న

శ్రీశైలం (ప్రశ్న న్యూస్)జూలై 18వ తేదీన అధిక శ్రావణమాసం ప్రారంభమైంది. అదేవిధంగా ఆగస్టు 17వ తేదీ నుంచి సెప్టెంబరు 15వ తేదీ వకు నిజశ్రావణమాసం ఉంటుంది. నిజ శ్రావణమాసమంతా కూడా అనగా ఆగస్టు 17వతేదీ నుంచి సెప్టెంబరు 15 వరకు శ్రావణమాసోత్సవాలు నిర్వహించ బడుతున్నాయన్నారు. అదేవిధంగా .అధికశ్రావణమాసంలో కూడా సెలవురోజులలో భక్తుల సంఖ్య అధికంగానే ఉండే అవకాశం ఉంది. కాబట్టి భారీ వర్షాల కారణంగా వచ్చే వరదనీటిని దిగువ ప్రాంతాలకు పంపేందుకు ఆగస్టు మాసంలో శ్రీశైలం ఆనకట్ట గేట్లు తెరిచే అవకాశం కూడా ఉంది. కావున భక్తుల సౌకర్యార్థమై ఈ క్రింది రోజులలో స్వామివారి గర్భాలయ ఆర్జిత అభిషేకములు, సామూహిక ఆర్జిత అభిషేకం టికెట్లు నిలుపుదల చేయడమైనది. అభిషేకములు నిలుపుదల చేసిన రోజులు.తేది:12.08.2023. నుండి 11.09.2023. పై తేదీలలో ఈ క్రింది విధంగా విడతల వారిగా భక్తులకు శ్రీస్వామివారి స్పర్శదర్శనం, అలంకార దర్శనం కల్పించనైనది. సమయం1వ స్లాట్ ఉ.గం.4.30 నుండ ఉ. గం.6.30 వరకు అలంకార దర్శనం ఉదయం2 వ స్లాట్ఉ. గం.6.45 నుండి ఉ.గం.8.30 వరకు స్వర దర్శనంఉ.గం.8.30 నుండి ఉ.గం.11.30 వరకు అలంకార దర్శనందర్శనం మ. గం.12.00 నుండి మ. గం.1.30 వరకు. స్పర్శ దర్శనం మ. గం.1.30 నుండి సా.గం.4.00 వరకు అలంకార దర్శనం సా గం.5.20 నుండి రా.గం.7.30 వరకు అలంకార దర్శనం 3 వ స్లాట్:.8.00 నుండి రా. గం.9.00 వరకుస్పర్శ దర్శనం రా గం.9.00 నుండి రా.గం. 10.00 వరకు 4 వ స్లాట్:రా. గం. 10.00 నుండి రా.గం.11.30 వరకుస్పర్శ దర్శనం దర్శనం తదుపరి భక్తులు శ్రీస్వామివారి స్పర్శదర్శనం టికెట్లను ఆన్లైన్ ద్వారా పొందవవలసి వుంటుంది. దేవస్థానం వెబ్సైట్ ద్వారా ఆయా టికెట్లను ముందస్తుగా పొందవచ్చు. ఆగస్టుమాసపు టికెట్ల కోటాను ఇప్పటికీ దేవస్థానం వెబ్సైట్ నందు అందుబాటులో ఉంచడంజరిగింది. అదేవిధంగా సెప్టెంబరు మాసపు టికెట్ల కోటాను ఆగస్టు 25వ తేదీ నుంచి అందుబాటులోఉంటుంది.టిక్కెట్ల లభ్యతను బట్టి ప్రారంభ సమయానికంటే ఒక గంట ముందు వరకు కూడా భక్తులుఆన్లైన్లో టికెట్లను పొందే అవకాశం కల్పించబడింది. స్వామివార్ల స్పర్శదర్శనం టికెట్లు పొందినవారు టికెట్ కాపీని హార్డు కాపీ) ఆధార్ కార్డు ఒరిజినల్ లేదా జిరాక్స్ కాపీని తప్పని సరిగా తెచ్చుకోవలసి వుంటుంది. ఆయా సేవాటికెట్లను స్కానింగ్ జరిపి సంబంధిత టికెట్లను ఆధార్ గుర్తింపు కార్డుతో సరిచూసిన తదుపరే భక్తులను ఆయా ఆర్జితసేవలకు అనుమతించడం జరుగుతుంది. పై నిర్దిష్ట రోజులలో కాకుండా తక్కిన మామూలు రోజులలో అనగా మంగళ, బుధ, గురు, శుక్రవారాలలో మధ్యాహ్నం గం. 2.00ల నుంచి కల్పించబడుతున్న ఉచిత స్పర్శదర్శనం యథావిధిగా కొనసాగుతుంది.కాబట్టి



ఆర్జితసేవలను జరిపించుకునే భక్తులు ఆయా ఆర్జితసేవలు మరియు స్పర్శదర్శన టికెట్లను లభ్యత బట్టి తమ శ్రీశైలయాత్రను రూపొందించుకోవలసినదిగా తెలియజేస్తున్నాం. అయితే రూ. 150/-ల రుసుముతో గల శీఘ్రదర్శనం ( శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే). మరియు రూ.300/-ల రుసుముతో గల అతిశీఘ్రదర్శనం టికెట్లను (శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే) ఆన్లైన్తో పాటు కరెంట్ బుకింగ్ ద్వారా కూడా పొందవచ్చు. ఈ టికెట్లలో 30శాతం టికెట్లు ఆన్లైన్ ఇవ్వబడగా, తక్కిన 70 శాతం టికెట్లు కరెంట్ బుకింగ్ ద్వారా ఇవ్వబడుతున్నాయి.

# ఉద్యోగుల సమస్యల సాధనకు పోరాటాలే ప్రధానం: వేణుకుమార్



నాచారం (ప్రశ్న న్యూస్) ఉద్యోగుల హక్కుల సాధనలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ పాత్ర అద్వితీయమైనదని రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్, ఈఎస్ఐ (నాచారం) బ్రాంచ్ సెక్రటేరియట్ వేణుకుమార్ ఉద్ఘాటించారు. శుక్రవారం నాడు ఈఎస్ఐ బ్రాంచ్ ఆఫీస్ బేరర్స్, వర్కింగ్ కమిటి సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతు పోరాటాల పునాధులపై పురుడు పోసుకున్న తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (1725-ఎచ్) ఎన్నో పోరాటాలు, దర్నాలతో ఎన్నో విజయాలను సాదధించుకుందని తెలిపారు. సమస్యల సాధనకు ఎర్ర జెండా నీడే ఎంతో సురక్షితమని వివరించారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఈ నెల19 వ తేదిన సూపరింటెండెంట్ తో జరిగిన జాయింట్ మీటింగ్ పై సభ్యులతో చర్చించారు. అలాగే ఈనెల 20 వచ్చిన రాష్ట్ర యూనియన్ సర్కులర్ 9, సీనియర్ రేడియోగ్రాఫర్.బాలక్రిష్ణ పదవి విరమణ, యూనియన్ నెలవారి చందాలు, ఈఎస్ఐ సర్వీస్ రూల్స్ అమెండమెంట్, కొత్త సర్వీస్ రూల్స్ రూపకల్పణ, మహిళ ఉద్యోగుల ప్రత్యేక క్యాజువల్ సెలవుల అమలు వంటి పలు అంశాలపై సుదీర్గంగా చర్చించారు. అలాగే పలు అంశాలపై తిర్మాణాలను ఆమోదించారు. వాటిలో 1సూపరింటెండెంట్ జాయింట్ మీటింగ్ లో పరిష్కారమైన పలు సమస్యలపై 2. ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై ఈఎస్ఐ డైరక్టర్ కు దృష్టికి తీసుకు వెళ్ళడం, 3. నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 2, పార్మసిస్ట్ గ్రేడ్ 1 పోస్టుల భర్తీ కై వినతి, 4. ఎక్స్ రే ఆటెండెంట్, నర్సంగ్ ఆడర్లీ పోస్టులను కండీషనల్ బేసిస్ పై స్టాప్ గ్యాఫ్ అరేంజ్ మెంట్, 5. నర్సింగ్ స్టాప్, పారమెడికల్,మరియు వార్డ్ మహిళా స్టాప్ కు స్పెషల్ క్యాజువల్ లీవ్ అమలు వంటి అంశాలపై తీర్మాణాలని ప్రవేశపెట్టి సభ్యులందరి సమ్మతితో అమోధించుకున్నారు. ఈ సమావేశంలో విక్టోరియా, ధనరాజ్, అరుణ, చంద్రకళ, రామిరెడ్డి, సత్యనారాయణ, హనీప్, రమేష్, తదితరులు పాల్గోన్నారు.

# సత్వరమే సహాయక చర్యలు చేపట్టాలి

**ఇసుక మేటలు వేసిన పొలాల్లో సర్వే చేయాలి**

**యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలి**

**జిల్లా ప్రత్యేక అధికారి.కలెక్టర్‌తో జెడ్పీచైర్మన్ సమీక్ష**



మంథని(, ప్రశ్న న్యూస్ ) బారీ వర్షాలు, వరదలతో ముంపుకు గురైన ప్రాంతాల్లో వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా ప్రత్యేక అధికారి,జిల్లా కలెక్టర్‌లను జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ కోరారు. శుక్రవారం ఎన్‌టీపీసీ ఇల్లెందు గెస్ట్ హౌజ్‌లోజిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ సంగీత సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌లతో ఆయన ప్రత్యేక సమావేశమై వరద ముంపు ప్రాంతాల్లో చర్యలపై చర్చించారు. బారీ వర్షాలతో గోదావరి, మానేరు నదులు ఉధృతంగా ప్రవహించడంతో గోదావరి, మానేరు పరివాహక ప్రాంతాల్లో పంటల పొలాలు, ఇండ్లకు నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మానేరు నది పరివాహక ప్రాంతాల్లో వరద నీటితో పంట పొలాల్లో ఇసుక మేటలు వేశాయని,ఇసుక మేటలు వేసి నష్టపోయిన పంట పొలాల సర్వేకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా వ్యవసాయానికి సంబంధించిన అనేక గ్రామాల్లో వరద ఉధృతికి విద్యుత్ స్థంబాలు, వైర్లు నేలమట్టమై విద్యుత్ సరఫరా నిలిచి పోయిందని, ఈ క్రమంలో యుద్ధప్రాతిపదికన ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్దరించేలా సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. వరదలతో ఇబ్బందులు పడ్డ రైతులకు, ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టి వారికి సాయం అందించాలని ఆయన వారికి కోరారు. మానేరు, గోదావరినదులు ప్రవహించే మంథని నియోజకవర్గంలోని పరివాహన మండలాలు, గ్రామాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్‌లను కోరారు. జెడ్పీ చైర్మన్ వెంట ఏఎంసీ చైర్మన్ దాసరి రాజలింగు ఉన్నారు.

# మంథని ప్రాంతానికి వరద రాకుండా శాశ్వత పరిష్కారం చేయాలి

**ఎమ్మెల్యే శ్రీధర్ బాబు**



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని చెక్ డ్యాం నుండి వర్షాలు, వరద నీరు రివర్స్ రావడము తో ప్రాంతానికి నష్టం జరుగుతుంది, మరియు వరద దాదాపు 1 .5 కిమీ వరకు నీరు వెళ్లి అక్కడ ఉన్న ఎల్ మడుగు వద్ద రెండు కొండలు మధ్య వెడల్పు తక్కువ ఉండటం వల్ల నీరు అక్కడి నుండి రివర్స్ వచ్చి మా మంథని టౌన్,ఎక్లాస్ పూర్,ఖానపూర్ కు చాలా నష్టం జరుగుతుంది. మళ్లీ వర్షాలు పడితే నష్టం జరిగే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి సంవత్సర ఈ పరిస్థితులు వస్తున్న%శీ%దున దీనికి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చేయాలన్నారు.వరద నీరు మంథని టౌన్ కు చేరకుండా కరకట్ట నిర్మాణం చేసిన ఉపయోగం లేకుండా పొందుతుందన్నారు. ఎమ్మెల్యే ఇ ఇ తో మాట్లాడి బొక్కల వాగు వరద నీరు టౌన్ లోకి రాకుండా శాశ్వత పరిష్కారం చేయాలని అధికారులకు తెలిపారు.నష్టం పైన అధికారులు అంచనాలు తయారు చేసి ప్రభుత్వం నష్టపరిహారం అందించాలన్నారు. గత సంవత్సరం చాలావరకు నష్టపోయిన ఇప్పటికి ఎలాంటి నష్టపరిహారం ప్రభుత్వం అందించలేదన్నారు.బాధితుల సమస్యలు మంథని, ఎక్లాస్ పూర్,ఖానాపూర్,చిన్న ఓదెల,గోపాల్ పూర్ గ్రామాలను ట్రాక్టర్ నడుపుకుంటూ తిరుగుతూ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ముందు జాగ్రత్త చర్యలేవి కవబడటం లేదన్నారు. శుక్రవారం మంథని పట్టణంలో చెక్ డ్యామును ఎమ్మెల్యే సందర్శించారు.అనంతరం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వరదలు వస్తా ఉన్నాయన్నారు. ప్రకృతి వైపరీత్యాన్ని ఎవరు ఆపలేరు. ఇక్కడ జరుగుతా ఉన్నది యావత్తు మానవ తప్పిదమని ఆరోపించారు.అధికార యంత్రంగం గత వరదల వల్ల నేర్చుకున్న అంశాలు చాలా ఉన్నాయన్నారు. వరదలు వస్తే ప్రత్యమ్నాయా చర్యలు ఎలా తీసుకోవాలి అని ఆలోచన చేయాలనే అవసరం ఉండేదని అన్నారు. సంవత్సరం గడిచింది. వరదలు వస్తే అదే ప్రమాదం పొంచి ఉన్నా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోలేదన్నారు. గోదావరి, మానేరు, ప్రాణహిత పరివాహక ప్రాంతంలో ప్రమాద ముంపు ఉన్న సందర్భంములో ప్రమాదాన్ని పసిగట్టి డిమాండ్ చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. ప్రకృతి వైపరీత్యం సంబంధించినపుడు ఏ విధంగా చర్యలు తీసుకోవాలి దీర్ఘకాలిక స్వల్పకాలిక ప్రణాళికలు వెనువెంటనే తీసుకుంటే ఆస్థి నష్టం ప్రాణ నష్టం ఉండదని అన్నారు. రైతులకు కూడా నష్టం ఉండదన్నారు .దురదృష్టవశాత్తు ప్రకృతి వైపరీత్యం వల్ల వరదలు వస్తే కాలేశ్వర ప్రాజెక్ట్ సంబంధించిన అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు వరదలు వస్తే ఏలాంటి కార్యచరనా తీసుకోవలని ఇప్పటి వరకు ఎలాంటి మాన్యువల్ తీసుకోలేదు. కాలేశ్వరం బ్యాక్ వాటర్ తో నష్టపోయిన రైతులకు సర్వే చేసి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.గత సంవత్సరములో భారీగా కురిసిన వర్షలకు నష్టపోయిన రైతులకు నష్టం పరిహారం అందించాలన్నారు.గత సంవత్సరంలో నష్టపోయిన వరద బాధితులకు నష్టపరిహారం అందించాలన్నారు. ఇండ్లు కూలిపోయిన వారికి నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# టిడిపి తోనే రాష్టఅభివృద్ధి సాధ్యం

**-అభివృద్ధి 40 ఏళ్లు వెనక్కి పోయింది**

**- మహిళలకు భద్రత లేకుండా పోయింది**

**-జగన్ మోహన్ రెడ్డి ఇస్తున్నది 10 రూపాయలు**

**-లాక్కుంటున్నది 100రూపాయలు**

**-ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి**



ఓజిలి (ప్రశ్న న్యూస్) టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఓజిలి మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం నవరత్నాల పేరుతో ప్రజలను మోసం చేస్తుందని పేర్కొన్నారు. నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్, బస్ ఛార్జీలు విపరీతంగా పెంచేశారని వాపోయారు. వైసిపి ప్రభుత్వంలో అక్రమంగా మట్టి తవ్వకాలు, భూ కబ్జాలు, ఇసుక రవాణ పెరిగిపోయాయని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రం సంపూర్ణంగా అభివృద్ధి జరగాలంటే ఒక్క టీడీపీ తోనే సాధ్యమని ఆయన తెలిపారు.వైసీపీ పాలనలో ప్రగతి పడకేసిందని, సంక్షేమ పథకాలకు భారీగా కోత పెట్టి అధికార పార్టీ వారి జేబులు బాగా నింపుకొంటున్నారని ఆరోపించారు. చంద్రబాబు పాలనలో సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందేదుకు పరుగులు పెడి తే వైసీపీ పాలనలో వీధుల వద్దకు కూడా పథకాలు చేరలేదన్నారు. చంద్రన్న బీమా, అన్నక్యాంటిన్, రంజాన్, క్రిస్మస్, సంక్రాంతికానుకలు బీసీ ఎస్సీ ఎస్టీల పథకాల్లో కోత, సబ్సిడీ రుణాల ఊసే లేకపోవడం చాలా బాధాకరమన్నారు. టీడీపీ హయాంలో గ్రామాల్లో సైతం రోడ్లు వేసి ఎల్ఈడీ బల్బులు వెలిగిస్తే నేడు రోడ్లు కంకర తేలి అంథగారబంధురమైన రోడ్డు లో నడవాల్సి వస్తోందన్నారు. చదువుకున్న యువత ఉద్యోగావకాశా లు లేక నిరుత్సాహంతో ఇళ్ల వద్దే ఉన్నారన్నారు. ఈ పాలనలో రైతులు బాగుపడిందేలేదని ఆయ న ప్రజలకు వివరించారు. ఈ వైసిపి పా లనలో హత్యలు, భూకబ్జాలు బాగా పెరిగాయని, ఇప్పటికైనా ప్రజలు వాస్తవాలు గ్రహిం చి ప్రజలకు ఎవరు మంచి పాలన అందిస్తారో గమనించాలన్నారు. ప్రజలు టీడీపీని ఆదరించాలని, సహకరిస్తే గ్రామ గ్రామాన ఇంటింటా సం పూర్ణ అభివృద్ధి అందిస్తామన్నారు. ఇప్పటికే మ హిళల కోసం మహాశక్తి పేరిట నాలుగు పథకాల ను ప్రకటించారన్నారు. నాడు నిరుద్యోగ భృతి ఇస్తే నేటి పాలకులు దానిని రూపుమాపారన్నా రు. ప్రజలంతా ఈ నాలుగేళ్లలో పడ్డ కష్టాలను దేశం నేత ముం దు ఏకరువు పెట్టి ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రం సంపూర్ణంగా అభివృద్ధి జరగాలంటే ఒక్క టీడీపీ తోనే సాధ్యమని ఆయన తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజలు ఓట్లు వేసి గెలిపించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు.

# ఎల్ ఓ సి తో నిరుపేద ప్రజలకు వైద్యం

## రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



పెద్దపల్లి (ప్రశ్న న్యూస్) నిరుపేద ప్రజల వైద్యం కోసం అందిస్తున్నటువంటి ఎల్ఓసితో కార్పొరేట్ వైద్యం ను పొందవచ్చునని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. స్థానిక అడ్డుకుంటపల్లికి చెందిన గుండారపు శ్రీనివాస్ అనే వ్యక్తి హిప్ వ్యాధితో బాధపడుతున్న తరుణంలో శ్రీనివాస్ ఎమ్మెల్యే చందర్ ని సంప్రదించారు. ఎమ్మెల్యే చందర్ వెంటనే వైద్య చికిత్సకు అవసరమైన రూ.2 లక్షల ఎల్ఓసిని శుక్రవారం బాధితునికి అందజేశారు. రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబం సంక్షేమానికి, అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలుస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ప్రతి పేదవాడి ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాకో మెడికల్ కళాశాలను ఏర్పాటుచేస్తున్నారని అంతేకాకుండా వైద్య చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని ముందుగానే ఎల్ఓసి ద్వారా అందజేయడం జరుగుతుందని అదేవిధంగా కార్పొరేట్ ఆస్పత్రులలో చికిత్స పొందిన అనంతరం కూడా చికిత్సకు ఖర్చుపెట్టిన మొత్తంలో అధిక శాతాన్ని సైతం సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించడం జరుగుతుందన్నారు.

# శ్రీశైల దేవస్థానం లో అంకాళమ్మ వారికి విశేష పూజలు



శ్రీశైలం (ప్రశ్న న్యూస్) లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి ఈ జులై 28 నాడు ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం, విశేష అర్చనలు, పుష్పాలంకరణ,కుంకుమార్చనలు జరిపించబడ్డాయి.కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది.ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీ భాగవతంలో చెప్పబడింది. ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. దైవశక్తి సమాజంలో ఏదో కొన్ని వర్గాలకు పరిమితం కాకుండా సమాజంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉందని తెలియజెప్పే మన విశిష్ట సంస్కృతి యొక్క ఉదాత్త వైఖరికి తార్కాణంగా ఈ గ్రామదేవత ఆరాధనను పేర్కొనవచ్చు.చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన ఢమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది.కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, విశేష అభిషేకం అర్చన ను నిర్వహించబడ్డాయి.

# నిద్ర మత్తులో విద్యుత్ శాఖ

**- ఏపుగా పెరిగిన వృక్షాలతో విద్యుత్ ప్రమాధాలకు ఆస్కారం**



భడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్) బడంగ్ పేట్ మున్సిఫల్ కార్పోరేషన్ పరిధిలోని శ్రీ సాయి బాలాజీ హోంస్ పేస్-1, పేస్-2 లో విద్యుత్ లైన్లు ఉన్న వైపు భారీ వృక్షాలు ఏపుగా పెరగడంతో విద్యుత్ వైర్లు పూర్తిగా చెట్లల్లో చిక్కుకు పోగా వీధీ ధీపాలు చెట్ల కొమ్మల మధ్య కప్పుకు పోవడంతో రోడ్లపై పూర్తిగా అంధకారం అలుము కోవడంతో రోడ్లపై సంచరించే వృద్దులు, పిల్లలకు, పాదాచారులు, వాహణదారులకు తీవ్ర విఘాతంగా మారుంది. రోడ్లపై అత్యంత భయంకరమైన విష సర్పాలు, తేళ్ళు సంచరిస్తున్నాయని వీధి ధీపాల వెలుతురు రోడ్లపై సరిగా ప్రసరించక పోవడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. అలాగే గతంతో పేస్-2 లో రోడ్డు నంబర్ 3 లో విద్యుత్ షాక్ తో పోల్ పై మంటలు రావడం జరిగినను విద్యుత్ శాఖవారి నుండి స్పందనలేదు. మొక్కుబడిగా అక్కడక్కడ కొన్ని చెట్ల రెమ్మలను నరకి మమ అనిపించారు. విద్యుత్ వైర్లు ఉన్నవైపు ఏపుగా పెరిగిన భారీ వృక్షాలను పూర్తిగా తొలగించి రోడ్లపై వీధీ దీపాల వెలుతురు సరిగా ప్రసరించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. విద్యుత్ లైన్లు ఉన్న వైపు పెద్ద వృక్షాలను పెంచడం నిబంధనలకు విరుద్దమైనను విద్యుత్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు నిర్లక్ష్య వైకరి ప్రదర్శించడం ఆక్షేపనీయం.ఎద్దైనా అనుకోని విద్యుత్ ప్రమాధాలు సంభవిస్తే దానికి విద్యుత్ శాఖవారిదే పూర్తి భాద్యతని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైన సంభందిత అధికారులు నిద్ర మత్తు వదిలి కాలనీలో ఏపుగా పెరిగి విద్యుత్ ప్రమాధాలు సంభవించే ఆవకాశాలున్న వృక్షాలను గుర్తించి వాటిని పూర్తిగా తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సంపాదకీయం

## ఉద్యోగుల పాలిట ఏఐ గండం

భారతదేశంలో ఎక్కువమందికి ఉపాధి కల్పించే రంగాల్లో ఒకటి 'ఐటీ' అని అందరికి తెలుసు. ప్రతి సంవత్సరం లెక్కకు మించిన ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తూ ఎంతోమందికి ఉపాధి కల్పిస్తోంది. అలాంటి ఐటీ రంగం ఇప్పుడు రిక్రూట్‌మెంట్స్ జరపకపోగా.. ఉన్న ఉద్యోగులను కూడా తొలగిస్తుంది.కొన్ని నివేదికల ప్రకారం, ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో మన దేశంలోని టాప్ 10 దిగ్గజ కంపెనీల ఉద్యోగుల సంఖ్య 21,327కి పడిపోయినట్లు సమాచారం. గత సంవత్సరం ఇదే సమయంలో ఈ కంపెనీలలోని ఉద్యోగుల సంఖ్య 69,634 కావడం గమనార్హం. దీన్ని బట్టి చూస్తే ఎంతమంది తగ్గారో స్పష్టంగా తెలుస్తోంది.టాప్ 10 కంపెనీలలో ఆరు కంపెనీల ఉద్యోగుల సంఖ్య తగ్గింది, కాగా టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఎల్ అండ్ టీ టెక్నాలజీ సర్వీసెస్, పెర్సిస్టెంట్, కోఫోర్ట్ వంటి నాలుగు కంపెనీలు మాత్రం కొంతవరకు నియామకాలను చేపట్టి ఉద్యోగుల సంఖ్యను పెంచింది. మొత్తం మీద చాలా కంపెనీలు కొత్త వారిని చేర్చుకోవడం కంటే కూడా ఉన్న వారి నైపుణ్యాలనే మెరుగుపరిచేందుకు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం.కరోనా మహమ్మారి భారతదేశంలో విజృంభించినప్పటి నుంచి ఉద్యోగుల జీవితాలు తలకిందులైపోయాయి. కొన్ని కంపెనీలు తమ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఆప్షన్ అందించగా.. మరి కొన్ని కంపెనీలు ఉద్యోగులనే తొలగించింది. ఆ ప్రభావం ఇప్పటికి కూడా చాలా వరకు ఉద్యోగుల మీద ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు.తొలగింపు నియామకాలు అలా ఉంచితే ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఉద్యోగుల పాలిట ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ గండంగా మారింది. ఇప్పటికే చాలా కంపెనీలు కృత్రిమ మేధను ఉపయోగిస్తూ.. ఎంప్లాయిస్ సంఖ్యను తగ్గిస్తోంది. భవిష్యత్తులో కూడా క్రమంగా ఇదే జరిగితే ఉద్యోగుల సంఖ్య భారీగా క్షీణించే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. మరో వైపు సలేమీ చేయకుండా ఉండే కన్నా, ఆలస్యంగానైనా కళ్ళు తెరిచి ఆచరణలోకి దిగడం మంచిదే! కృత్రిమమేధ (ఏఐ)ను నియంత్రించడానికి చట్టబద్ధమైన స్వతంత్ర సంస్థను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన అలాంటిదే. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా అథారిటీ ఆఫ్ ఇండియా పేర ఒక సంస్థను నెలకొల్పాలంటూ భారత టెలికామ్ నియంత్రణ ప్రాధికార సంస్థ (ట్రాయ్) చేసిన తాజా సిఫార్సు స్వాగతించాల్సిన అంశం.టెలికామే కాక బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సేవలు, రవాణా, విద్య, వ్యవసాయం లాంటి అనేక రంగాలపై ఏఐ అమితమైన ప్రభావం చూపుతున్న విషయాన్ని ఇప్పటికైనా గుర్తించి, సమగ్రమైన నియంత్రణకు సమకట్టడం సరైన చర్య. ట్రాయ్ ప్రతిపాదించిన నియంత్రణ సంస్థ ఏఐ సంబంధిత రంగాలన్నిటికీ సలహా దారుగా, నియంత్రణకర్తగా వ్యవహరి స్తుంది.సాంకేతిక సంస్థలు మాత్రం తమ నియంత్రణకు మరిన్ని చట్టాల ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నాయి. ఏఐ కోసం స్వతంత్ర చట్టబద్ధ సంస్థను పెట్టాలన్న ట్రాయ్ సిఫార్సుపై తీవ్రంగా స్పందిస్తు న్నాయి. అయితే, సాంకేతికతతో వచ్చే లాభాలను స్వీకరిస్తూనే, జరిగే హానిని కూడా గుర్తించి, సమతూకం సాధించడం అవసరం. ప్రపంచవ్యాప్తంగా పాల కుల ముందున్న సవాలు ఇది.5జీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) లాంటి సాంకేతికతలు ఏఐతో ముడిపడ్డాయి. వీటికి విడివిడి విధానాలతో లాభం లేదు. అన్నిటినీ సమన్వయపరిచే సమగ్రమైనది అవసరం. ట్రాయ్ తన 141 పేజీల నివేదికలో ఆ మాటే ప్రస్తావించి, తాజా సిఫార్సు చేసింది. నూతన సాంకేతిక ఆవిష్కరణలు శరవేగంతో వస్తుంటే, మన విధాన నిర్ణేతలు ఎంతో వెనుకబడి ఉన్నారు.రెండు దశాబ్దాల క్రితం ఆరంభమైన ఆన్‌లైన్ వేదికలకు సైతం నేటికీ సరైన నియంత్రణ వ్యవస్థ లేని దేశం మనది. 1998లో వచ్చిన గూగుల్, 2004లో ఆరంభమైన ఫేస్‌బుక్ లాంటివి ఇప్పటికీ వినియోగదారుల డేటాను యథేచ్ఛగా వాడుకుంటూ, లాభాలు మూట గట్టుకుంటున్నాయి. దాన్ని నియంత్రించడానికి ఉద్దేశించిన వ్యక్తిగత సమాచార భద్రత బిల్లు వగైరాలను దేశం దీర్ఘకాలంగా చర్చిస్తూనే ఉంది.నియంత్రణ లేక సామాజిక మాధ్యమ వేదికలు యూజర్ల డేటాను తస్కరిస్తూనే ఉన్నాయి. కొన్ని వేదికలు వేధింపులనూ, విద్వేషాలనూ రాజేస్తున్నాయి. ఏఐ ఆవిర్భావంతో డేటా దుర్వినియోగం ఎల్లలు దాటిందనే అనుమానం తలెత్తింది.

వ్యక్తిగత గోప్యతే కాదు... ఆర్థికవ్యవస్థ పైనా ప్రభావం చూపే పరిస్థితి. ఏఐ నియంత్రణకు స్వతంత్ర వ్యవస్థ ఆలోచనను ఈ నేపథ్యం నుంచి చూడాలి. గత నవంబర్‌లో ఓపెన్ ఏఐ సంస్థ తన ఛాట్‌బాట్ అయిన 'ఛాట్ జీపీటీ'ని విడుదల చేసినప్పటి నుంచి ఏఐ పట్ల ఉత్సాహం ఎంత ఉందో, ఆందోళనా అంతే ఉంది. ఛాట్ జీపీటీ లాంటి నమూనాల రూపకల్పనపై 6 నెలల మారటోరియం విధించాలని ఎలాన్ మస్క్ లాంటి నిపుణులు సైతం అనడం గమనార్హం. వివిధ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చి, మానవకృషికి కొత్త మార్గాలు తెరిచి, మామూలు పనుల్ని సైతం సృజనాత్మకంగా చేయడానికి ఏఐ ఉపయుక్తమే.కానీ మనుషుల కృత్రిమ రూపాల తయారీ, తప్పుడు సమాచార వ్యాప్తి సహా ప్రమాదాలున్నాయి. ఏఐని అణ్వస్త్రపోరుతో పోలుస్తూ, మానవజాతి మనుగడకే ప్రమాదకారి అంటున్న శాస్త్రవేత్తలూ లేకపోలేదు. అందుకే, ఏఐని విశృంఖలంగా వదిలేయరాదన్నది నిపుణులు, పాలకుల ఏకాభిప్రాయం. నవీన ఆవిష్కరణల్ని ఆహ్వానిస్తూనే, వాటిని నైతికబద్ధంగా వాడేలా సమతౌల్య సాధన కీలకమనేది ప్రధాన సూత్రం.

# పేదలకు మంచిచేసే మనసున్న మహారాజు జగనన్న

- ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి
- జగనన్న సురక్షతో ప్రజలు లబ్ధిపొందారు
- మేయర్ శిరీష
- తిరుపతిలో 43 వేలకుపైగా సర్టిఫికేట్స్ మంజూరు
- కమిషనర్ హరిత
- సంక్షేమ అభివృద్ధి ప్రదాత జగనన్నకు తోడుగా వుందాము
- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్



**తిరుపతి** సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారా పేదలకు మంచిచేసే మహారాజుగా పేదల గుండెల్లో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి నిలిచిపోయారని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం తిరుపతి నగరంలో 5, 9 డివిజన్లకు సంబంధించి కొర్లగుంట వై.ఎస్.ఆర్ మార్గ్ వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన క్యాంపులలో సర్టిఫికెట్లను అందజేసే కార్యక్రమంలో తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, అర్బన్ ఎమ్మార్వో వెంకటరమణ, కార్పొరేటర్లు పుల్లూరు అమర్నాధ్ రెడ్డి, ఆధం లీలావతి హాజరై సర్టిపికెట్లు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ తానిచ్చిన హామీలను 98 శాతంకు పైగా నేరవేర్చి, భారతదేశంలోని ముఖ్యమంత్రుల్లో మొట్ట మొదటి వ్యక్తిగా జగన్ మోహన్ రెడ్డి నిలవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు మూడు లక్షల ముప్పై వేల కోట్ల రూపాయలను సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజలకు అందించిన జగన్మోహన్ రెడ్డికి మనమంతా మరింత తోడ్పాటును అందిస్తే రాబోవు కాలంలో మరింత అభివృద్ధికి పాటుపడుతారని, జగనన్న మళ్లీ అధికారంలోకి రావడానికి మీ అందరి తోడ్పాటు అవసరమని ప్రజలనుద్దేశించి భూమన అభ్యర్థించారు. తిరుపతి నగరం అభివృద్ధికి పని చేస్తున్నామని, మాస్టర్ ప్లాన్ రోడ్లను తీసుకురావడం జరుగుతున్నదని, ఇప్పటికే ఉపయోగంలోకి వచ్చిన మాస్టర్ ప్లాన్ రోడ్ల వలన ప్రజలు ప్రయోజనాలు పొందుతున్నారని, తిరుపతి అభివృద్ధికి ముఖ్యమంత్రి అనేక విధాలుగా కృషి చేస్తున్నారని భూమన కరుణాకర రెడ్డి తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హత వుండి పథకాలు పొందలేని వారిని గుర్తించి, వారికి అవసరమైన సర్టిఫికెట్లు అందించి, పథకాలు వచ్చేందుకు రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రతి సచివాలయం ద్వారా వేలల్లో ప్రజలు సర్టిఫికెట్లు పొందుతున్నారని ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాలకే బడ్జెట్ ను ఖర్చు పెడుతున్న జగన్ మోహన్ రెడ్డిని ఆదరించాలని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో నవరత్నాల మ్యానిఫెస్టోతో ప్రజలకు హామిలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను 98 శాతం వరకు పూర్తి చేశారన్నారు. అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్రం ఆర్థిక లోటులో ఉన్నప్పటికీ, పేద ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలనే సంకల్పంతో ముందుకు కదులుతున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి మనమంతా తోడ్పాటు ఇవ్వాల్సిన సమయం వచ్చిందన్నారు. ప్రజాభివృద్ధి కోసం ప్రజా ప్రతినిధులను గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా మరింత చేరువు చేస్తూ దానిలో భాగంగానే పథకాలకు ఇంకా ఎవరైన అర్హత వున్నారా అనే ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చి, అన్ని సర్టిఫికెట్లు ఉచితంగా అందించడం జరుగుతున్నదని మేయర్ డాక్టర్ శిరీష తెలిపారు.

తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలన్నిటిలో ఇంకా కూడా కొన్ని కారణాల వలన లబ్ధి పొందని వారు ఉన్నారని, వారికి అవసరమైన సర్టిఫికెట్లు కొన్ని లేకపోవడం ద్వారా సంక్షేమ ఫలాలు అందుకోలేక పోతున్నారనే విషయాన్ని గ్రహించి, 11 రకాల ముఖ్యమైన సర్టిఫికెట్లను జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అవసరమైన వారికి ఉచితంగా అందించడం జరిగిందన్నారు. తిరుపతి నగరంలో 102 సచివాలయాల ద్వారా 43 వేల సర్టిఫికెట్లను ఉచితంగ అందించడం జరిగిందని, గడిచిన నెల రోజులుగా జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రమించిన సచివాలయ కార్యదర్శులకు, వాలంటీర్లకు, కార్పొరేటర్లకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్లు అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టి, ప్రభుత్వాన్ని ప్రజల ముంగిటకు తీసుకురావడం జరిగిందన్నారు. గతంలో ఫింక్షన్ల కోసం పడిగాపులు కాసే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు నేడు ఒకటవ తేది ఉదయం ఐదు గంటలకే ఇంటి వద్దకే వారికి ఫించన్లు అందిస్తున్న ఘనత జగన్ మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్నకు తోడుగా నిలుద్దామన్నారు. తిరుపతి నగరం ఒక వైపు సంక్షేమదిశగా, మరో వైపు అభివృద్ధి దిశగా దూసుకుపోతున్నదని భూమన అభినయ్ అన్నారు. 17 మాస్టర్ ప్లాన్ రోడ్లను అభివృద్ధిలోకి తీసుకువస్తున్నామని, ఇప్పటికే అందుబాటులోకి వచ్చిన వై.ఎస్.ఆర్ మార్గం, అన్నమయ్య మార్గం, సీతమ్మ నగర్ మార్గం, సామవాయి మార్గం వలన ప్రజలు చాలా సౌకర్యవంతంగా ప్రయాణిస్తున్నట్లు వివరించారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఏడు ఫ్రీ లెఫ్టలను తీసుకురావడం జరిగిందన్నారు. రానున్న కాలంలో తిరుపతిని మరింత అభివృద్ధి వైపు తామంతా కలిసి తీసుకెల్లడం జరుగుతుందని డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి స్పష్టం చేసారు. నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ మాట్లాడుతూ 151 మంది ఎమ్మెల్యేలను, మంత్రులను ఇంటింటికి పంపించి ప్రజా సమస్యలను పరిష్కరించేలా పని చేయాలని చెబుతున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ఆదరించాలన్నారు. పేద ప్రజలకు అండగా వుంటూ ప్రజా పథకాలు ఇన్ని అందిస్తున్న జగనన్నను మళ్ళి గెలిపించుకుంటె మరెన్నో పథకాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తిరుపతి మునిరామిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు రుద్రరాజు శ్రీదేవి, ఇమామ్ షాహేబ్, టౌన్ బ్యాంక్ చైర్మెన్ కేతం జయచంద్రా రెడ్డి, నాయకులు ఆధం సుధాకర్ రెడ్డి, దొడ్డారెడ్డి మురళీ, చోటా భాయ్, రవి, అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, క్యాంప్ కో ఆర్డినేటర్లు సుపర్డెంట్ రవి, శశి తదితరులు పాల్గొన్నారు.

# ఓర్వకల్లు విమానాశ్రయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి

**- విమానాశ్రయము భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోండి - జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన...**



**కర్నూలు** ఓర్వకల్లు విమానాశ్రయం పరిసరాల్లో ఎటువంటి చెత్తా చెదారాలు లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు విమానాశ్రయ భద్రతకు కావలసిన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన విమానాశ్రయ పర్యావరణ నిర్వహణ కమిటీలో అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఓర్వకల్లు విమానాశ్రయ సమావేశ మందిరం నందు ఏరోడ్రోమ్ కమిటీ మరియు ఎయిర్ ఫీల్డ్ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.×ప్రతి ఆరు నెలలకు ఒకసారి జరగవలసిన విమానాశ్రయ పర్యావరణ నిర్వహణ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన గారు మాట్లాడుతూ విమానాల రాకపోకలకు 10 కిలోమీటర్ల దూరం విమానాశ్రయ పరిసరాలు అనుకూలంగా ఉండాలన్నారు. అందుకు గాను 10 కిలో మీటర్ల మేరకు విమానాశ్రయ పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, ఎటువంటి ఆటంకాలు లేకుండా ఉంచుకోవాలన్నారు.

సదరు అంశాలను పరిగణలోకి తీసుకొని విమానాశ్రయ పరిసరాలు చెత్తా, చెదారం లేకుండా, పశువులు , పక్షులు ఆకర్షింపబడకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విమానాశ్రయ పరిసరాల్లో ఏ సంస్థ లేదా వ్యక్తుల వలన చెత్తా, చెదారాలు, పశు వుల మాంసము , కోళ్ల మాంసపు కళేబరాల వ్యర్థాలు చేరకుండా చర్యలు తీసుకోవాలని ఈఓఆర్డి, ఎండిఓ, డిపిఓ లను కలెక్టర్ ఆదేశించారు. ఎవరైనా చెత్తాచెదారాలు వేస్తున్నట్లయితే వారికి నోటీసులు ఇచ్చి పెనాల్టీలు వేయాల్సిందిగా ఆదేశించారు. విమానాశ్రయంలో వృక్షాల ఆకులు మరియు మిగిలిపోయిన ఆహార పదార్థాలు వలన వచ్చే చెత్తలను ఎరువుగా మార్చుకోవటానికి, ఇతరత్ర వచ్చే అన్ని చెత్తలను వివిధ రకాలుగా వేరుచేసి వాటిని దూరంగా తరలించే విధంగా వారికి శిక్షణ ఇప్పించవలసిందిగా మున్సిపల్ కమిషనర్ కర్నూలు మరియు డిపిఓ ని కలెక్టర్ ఆదేశించారు.×విమానాశ్రయ పరిసరాల్లో మైనింగ్ వల్ల దుమ్ము ధూళి రాకుండా, మైనింగ్ నిమిత్తం పేలుళ్లు జరపకుండా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డైరెక్టర్ మైన్స్ శాఖ వారిని కలెక్టర్ ఆదేశించారు.

## సెలవులు బంద్.. ఉద్యోగాల్లో చేరండి

**హైదరాబాద్ :** తెలంగాణ వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. అన్ని జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. చాలా చోట్ల ప్రజలు వరదల్లో చిక్కుకున్నారు. ఇళ్లలోకి భారీగా వరద నీరు చేరింది. తెలంగాణ వ్యాప్తంగా పాఠశాలలకు సెలువు ప్రకటించారు. వరదల కారణంగా రాష్ట్రంలో ప్రతికూల వాతావరణం నెలకొంది. దీంతో ఆరోగ్య శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తూ పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు డీఎంహెచ్ఓ గడాల శ్రీనివాసరావు అన్ని జిల్లాల వైద్య, ఆరోగ్యశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఉద్యోగులకు ఎలాంటి సెలవులు మంజూరు చేయవద్దని ఆదేశించారు. మరెవరైనా.. ఉద్యోగులు సెలవులో ఉంటే వెంటనే విధుల్లో చేరాలన్నారు. వైద్యారోగ్య శాఖ ఉద్యోగులు ప్రధాన కార్యాలయంలోనే ఉండి విధులు నిర్వహించేలా అధికారులు చూడాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వరదల వల్ల రోగాలు వచ్చే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు.తెలంగాణలో అసాధారణ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరికలు జారీ చేసింది. రానున్న రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల్లో రేపు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, భువనగిరి, ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. న్నాయని అన్నారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు.

# వర్షాల పై ముందుచూపు లేని ప్రభుత్వం

**- ప్రజల ప్రాణాలతో చెలగాటం : బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్**



హైదరాబాద్ జూలై 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );వర్షాల పై ప్రభుత్వానికి ముందుచూపు లేకపోవడం తో ప్రజలు అనేక ఇబ్బందుల కు గురికావలసి వచ్చిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ విమర్శించారు.బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతున్న ఈ సందర్భంగా మాట్లాడుతూ నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా రాష్ట్రం మొత్తం అతలాకుతలం అవుతుందని, ప్రజలు ఈ వర్షాలకు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. గతంలో ఇంతకంటే తక్కువ వర్షపాతం నమోదు అయ్యిందని అయినా ఈ ప్రభుత్వం ముందుచూపు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా రాష్ట్ర ప్రజల ప్రాణాలతొ ఆడుకుంటుందని గత 9 సంవత్సరాలుగా మున్సిపల్ మంత్రులుగా ఈ తండ్రీ కొడుకులు ఉన్నారు.ఒక పక్క ప్రజలు వర్షాలు వరదలతో అష్టకష్టాలు పడుతుంటే కార్యకర్తలు కొడుకు జన్మదిన వేడుకలు అట్టహాసంగా ఫ్లెక్సీలు ,కేకులు అంటూ సంబరాలు చేసుకుంటూ పెద్దల మన్ననలు కోసం ఆడంబరాలు చేస్తున్నారని ఎద్దేవా చేసారు.ఈ తండ్రీ కొడుకులు అధికారం కోసం పడే ఆరాటం ప్రజల ప్రయోజనాల కోసం ,వారి కష్టాల కోసం ఆలోచించట్లేదని విమర్శించారు.గ్రేటర్ ఎన్నికల సమయంలో ఇప్పటి వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం ,ముంపు వస్తే ఇంటికి పదివేలు ఇచ్చారు కాని ఇప్పుడు కనీసం పలకరించే నాదుడే కరువయ్యారు అని తెలిపారు.మిషన్ కాకతీయ పేరుకే చెరువుల పూడికలు తీసుంటే వరద నీరు కాలనీలలోకి ,ఊర్లలోకి రాకుండా ఆ చెరువులలోకి వెళ్ళేవి.కానీ ఈ మిషన్ కాకతీయ నగరంలో అమలు కాలేదని స్పష్టంగా కనపడుతుంది.ఉన్న చెరువులు బిఆర్ఎస్ నాయకులు,ప్రస్తుత ,గత మేయర్ల కబ్జాలతొ కనుమరుగయ్యాయి.300 చెరువుల పరిస్థితి దుస్థితి ఇదే విదంగా ఉంది.ఇప్పటికైనా మంత్రి,ముఖ్యమంత్రి ఈ ముంపు సమస్యలపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.నష్టపోయిన వారిని ఆదుకొని మీ పనితీరు,పనితనం మెరుగుపరుచుకోవాలి అని తీవ్రంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి కృష్ణ సాగర్ రావు గారు,రాష్ట్ర కార్యదర్శి ఉమారాణి,అధికార ప్రతినిధి విఠల్ గారు గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్ పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా పటిష్ట చర్యలు**

**ప్రతి అరగంటకు నీటి నిల్వల పరిస్థితి సమీక్షించాలి**

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

పెద్దపల్లి (ప్రశ్న న్యూస్) 24 గంటల పాటు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షాల దృష్ట్యా వచ్చే వరదల వలన నీటి నిల్వలను అంచనా వేస్తూ ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లు సంయుక్తంగా అధికారులను ఆదేశించారు. వరదల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ డివిజన్, మండల స్థాయి అధికారులతో శుక్రవారం ఉదయం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ, భారీ వర్షాల కారణంగా ఎల్లంపల్లి, పార్వతి బ్యారేజీ , సరస్వతి బ్యారెజి ప్రాజెక్టులకు భారీగా వరద వస్తుందని, అరగంటకు ఒకసారి వరద పరిస్థితి సమీక్షించుకోవాలని, ఆకస్మికంగా వరద పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రత్యేక అధికారి పేర్కొన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో చెరువులు ఓవర్ ఫ్లో కాకుండా చర్యలు తీసుకోవాలని, హుస్సేన్ మియా, బొక్కల వాగు, ఇతర వాగుల ప్రవాహ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరదలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారులు సమాచారం అందించాలని ప్రత్యేక అధికారి సూచించారు. జిల్లాలో ఎక్కడ విద్యుత్ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సరఫరా అంతరాయం కలిగితే వెంటనే పునరుద్ధరణ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలని ప్రత్యేక అధికారి పేర్కొన్నారు. వరదల నేపథ్యంలో ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పునరావాస కేంద్రాల వద్ద అవసరమైన మందులతో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, వరదలు తగ్గిన తర్వాత ఫీవర్ సర్వే నిర్వహించాలని ప్రత్యేక అధికారి జిల్లా వైద్యశాఖ అధికారికి సూచించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, నీటి పారుదల, రెవెన్యూ, పోలీస్ శాఖలు సమన్వయంతో భారీ వర్షాలు, వరదల వల్ల ఇప్పటివరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పనిచేశారని కలెక్టర్ తెలిపారు. పునారావాస కేంద్రాలకు తరలించిన లోతట్టు ప్రాంతాల వారి వివరాలతో కూడిన నివేదికను సమర్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో వర్షాలు తగ్గినప్పటికి పైప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తున్నాయని వాటి కారణంగా జిల్లాకు వరద వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. పునరావాస కేంద్రాలలో ప్రజలకు అవసరమైన నీరు, మెడిసిన్, ఆహారం, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని జిల్లాలోని



ప్రాజెక్టుల్లో నీటీ నిలువలపై ఎప్పటికప్పుడు పరిస్థితి సమీక్షిస్తూ లోతట్టు ప్రాంతాల ప్రజలను అవసరం మేరకు పునరావాస కేంద్రాలకు తరలించాలని, పునరావాస కేంద్రంలో అవసరమైన మేర దుప్పట్లు, ఆహారం, త్రాగునీరు, మందులు ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉంచుకోవాలని వరద నష్టంపై అంచనా వేసి నివేదిక సమర్పించాలని, వెంటనే సహాయం అందించాల్సిన వారి వివరాలుసేకరించాలని గోదావరి నది, మానేరు నుండి కూడా నీరు విడుదలవుతున్న నేపథ్యంలో మంథని ప్రాంతంలో అప్రమత్తంగా ఉండాలని, పార్వతి బ్యారేజ్, ఎల్లంపల్లి, సరస్వతి బ్యారేజీ లోయర్ మానేర్ డ్యాం నుండి విడుదల చేస్తున్న నీటిపై ఎప్పటికప్పుడు సమాచారం అందించుకుంటూ దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, బ్యాక్ వాటర్ సమస్య ఏర్పడే ప్రాంతాలను గుర్తించి వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లు అరుణశ్రీ, జి.వి. శ్యాం ప్రసాద్ లాల్, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దారులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటండి

**- జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలానీ సమూన్**

**నంద్యాల** పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలానీ సమూన్ పిలుపునిచ్చారు. వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలానీ సమూన్, కలెక్టర్ సతీమణి తమీమ్ అన్సారియాలు మొక్కలు నాటి నీళ్లు పోసారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలానీ సమూన్ మాట్లాడుతూ వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. జిల్లా అంతటా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పచ్చదనం పెంపొందించేందుకు ఖాళీ ప్రదేశాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని సోషల్ ఫారెస్ట్ అధికారులను కలెక్టర్ సూచించారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని, ఇందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మొక్కల పెంపకాన్ని ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. పచ్చదనం పెరిగినప్పుడే గాలిలో ఆక్సిజన్ పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి రామచంద్ర రెడ్డి, జిల్లా ఉద్యాన శాఖాధికారి నాగరాజు, డిఎఫ్ఓ ఎన్డికె ప్రసాద్, ఎంపీడీవో సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తితో రాష్ట్ర రాజకీయాలలో పెనుమార్పు రాబోతుంది.....

**- రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ**

**- ఘనంగా ప్రారంభమైన మహిళా శక్తి ప్రచార రథయాత్ర**

**కాకినాడ** జగ్గంపేట మండలం ఇర్రిపాక శివాలయం వెంకటేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళా శక్తి రథయాత్ర ప్రారంభించిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అనంతరం కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామంలో కాకినాడ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి భోది రెడ్ల సుబ్బారావు ఆధ్వర్యంలో వందలాది మంది మహిళలతో గ్రామమంతా పర్యటించి చంద్రబాబు ప్రకటించిన భవిష్యత్తు గ్యారంటీ, మహిళా శక్తి పథకాలను ప్రజలకు వివరిస్తూ గ్రామంలో ఇంటింటికి పర్యటించారు.

మహిళా శక్తి తోనే రాష్ట్ర రాజకీయాలలో పెనుమార్పు రాబోతుందని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా నాయకురాళ్లు ఇంటి ఇంటికి తిరుగుతూ మహాశక్తి పథకాల కరపత్రాలను పంచుతూ రాష్ట్రానికి తెలుగుదేశం ప్రభుత్వ ఆవశ్యకతను తెలియజేసినారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం తోనే మహిళా సాధికారత సాధ్యం అయిందని అన్నారు. తెలుగుదేశ ప్రభుత్వం మహిళలకు రక్షణ కవచంలా పనిచేసేదని కానీ ఈనాడు మహిళలు బయటకు వచ్చి స్వతంత్రంగా తిరిగే పరిస్థితి లేదని అన్నారు. అన్నీ విధాల మహిళలకు భారంగా మారిన వైస్సార్సీపీ ప్రభుత్వ అధికార పీఠాన్ని కదలగొట్టగల శక్తి మహిళలకు మాత్రమే ఉందని నెహ్రూ అన్నారు. మన సొంత కుటుంబాన్ని ఆర్థికంగా బలపరచడానికి మహిళ ఎంత శ్రమ పడుతుందో, అదేవిధంగా విచ్ఛిన్నం అయిపోయిన రాష్ట్ర భవిష్యత్తు ను కాపాడి రాష్ట్రాన్ని ముందుకు నడిపించడానికి మహిళా శక్తి కృషి చెయ్యాలని జ్యోతుల నవీన్ అన్నారు.

ప్రజలు మిమ్మల్ని నమ్మి ఓట్లు వేసిన పాపానికి మీరు అభివృద్ధి చేయకపోగా, గత అభివృద్ధి ని ఈ ప్రభుత్వం నాశనం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగుమండ లాలపార్టీ అధ్యక్షులు చదరం చంటిబాబు, పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, మంగ రౌతు రామకృష్ణ, కోర్పు సాయి తేజ, బుర్రి సత్తిబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, క్లస్టర్ ఇన్చార్జిలు వీరం రెడ్డి కాశి బాబు, కన్నబాబు, అడపా భరత్, పైడిపాల సూరిబాబు, కుర్ల చిన్నబాబు, అడబాల భాస్కరరావు, బొల్లం రెడ్డి రామకృష్ణ, తూము కుమార్, కాళ్ల దొంగబాబు, గోడె బాల, కోట సత్యవతి, నకిరెడ్డి సూర్యవతి, అనంతలక్ష్మి, ధర్మానందకుమారి, అమ్మాజీ, సత్యవేణి, రాపాక లక్ష్మి, చెక్క మరియా, అధిక సంఖ్యలో మహిళా కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కోల్డ్ స్టోరేజీల్లో ఎండు మిర్చి విక్రయాలు జరిపితే లైసెన్సులు రద్దు

**నంద్యాల :** కోల్డ్ స్టోరేజీల్లో ఎండు మిర్చి విక్రయాలు జరిపితే సంబంధిత ఏసీ గోదాముల లైసెన్సులు రద్దు చేస్తామని వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఉప సంచాలకులు యం. కల్పన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ ఆదేశాల మేరకు నంద్యాల పట్టణ పరిసర ప్రాంతాల్లోని వాణి వెంకటేశ్వర, కిసాన్ కోల్డ్ స్టోరేజీలను అంతర్గత విజిలెన్స్ బృందాల ద్వారా తనిఖీలు నిర్వహించామన్నారు.

కోల్డ్ స్టోరేజీల్లో ఎండు మిర్చి విక్రయాలు జరిపితే ఏసీ గోదాముల లైసెన్సులు రద్దు చేస్తామని సంబంధిత యాజమాన్యాలను హెచ్చరించామన్నారు. ఎండుమిర్చి అవసరమయ్యే రైతులే కోల్డ్ స్టోరేజీల వద్దకు వచ్చి తీసుకెళ్తున్నారన్న కారణాలు చెప్పడం సరికాదని ఆమె పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో భాగంగా లైసెన్సులు లేని దళారుల నుండి సుమారు 6 లక్షల రూపాయలు విలువ చేసే ఎండు మిర్చి రవాణా చేసే సరుకులను సీజ్ చేయడం జరిగిందని ఆమె వివరించారు. ఈ తనిఖీల్లో మార్కెటింగ్, విజిలెన్స్, రెవిన్యూ, వాణిజ్య శాఖల అధికారులు పాల్గొన్నారని ఆమె తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాగేపల్లి గ్రామంలో వరద బాధితులకు బియ్యం పంపిణీ



మంథని( ప్రశ్న న్యూస్) మంథని మండలం నాగేపల్లి ,అడవి సోమన్ పల్లి గ్రామాలలో గత నాలుగు రోజుల నుంచి కురిసిన వర్షాలకు మానేరు నది ఒడ్డున ఉన్న ఇళ్లలకు వాటర్ వచ్చి చాలా నష్టం జరిగింది వాళ్ల కుటుంబాలకు మన ప్రియతమ నాయకులు మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండం మధు, అడవి సోమనపల్లి సర్పంచ్ కొటారి శారద బాపు, కొండ మహేందర్. మాచిడి రమేష్ గౌడ్, కుంభం సమ్మయ్య, ఆకాష్, కుమార్, కుంభం సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సనత్ నగర్ లో రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిశీలించిన బిజెపి పార్టీ మహంకాళి జిల్లా అధ్యక్షుడు, అమీర్పేట్ డివిజన్ కార్పొరేటర్



సనత్ నగర్ (ప్రశ్న న్యూస్) సనత్ నగర్ లో చేపడుతున్న 60 అడుగులు రోడ్డు నిర్మాణంలో జాప్యం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానికుల అభ్యర్థన మేరకు బిజెపి పార్టీ మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ గౌడ్ ఇంకా అమీర్పేట్ డివిజన్ కార్పొరేటర్ సరళ పర్యాటించారు. డ్రైనేజీ, రోడ్లకి సంబందించిన సమస్యలు స్థానికులు తెలియజేసారు, వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించడం జరిగింది. సనత్ నగర్ లో 60అడుగులు రోడ్డు నిర్మాణంలో జాప్యం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. బేగం పేట్ లో వరద నీరు ఇళ్లల్లోకి చేరడం వల్ల లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర సమస్యను ఎదుర్కొంటున్నారు. అధికారులు వెంటనే సమస్యలను పరిష్కారం చేసి ప్రజల ఇబ్బందులను దూరం చేయాలి. వెంటనే జలమండలి డి.జి.ఎం వంశీ, ఇంజినీరింగ్ విభాగం ఏ.ఈ జమీల్ ,పారిశుద్ధ్య విభాగం -మీర్ అలీ, విద్యుత్ విభాగం ప్రభాకర్ మిగత సిబంధిని పిలిపించి సమస్యలను త్వరగా పరిష్కరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాసాని శ్రీశైలం గౌడ్, ఆకుల మహేష్, బురుగుల రాకేష్ గౌడ్, దయానంద్, కన్నూరి క్రాంతి, రాజు గౌడ్, సుమన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రంలో భోజనాలు ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబు



మంథని( ప్రశ్న న్యూస్) భారీ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతమైన లైన్ గడ్డ ప్రాంత ప్రజలను 150 మందిని గౌతమీ నగర్ లోని ఆర్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో పునరావస కేంద్రానికి



తరలించారు. వారికి మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు భోజనాలు ఏర్పాటు చేయించారు.

## నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రపురి ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి




మంథని( ప్రశ్న న్యూస్) రామగుండం స్పెషల్ బ్రాంచ్ నుంచి బదిలీపై మంథని కి వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కిరణ్ కుమార్ మంత్రపురి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గడిపల్లి అజయ్ దాసరి రాజేశం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంథని పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించిన ఎస్సై కిరణ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వరద ముంపు బాధితుల ఆపద్బాంధవుడు సునీల్ రెడ్డి

**గత సంవత్సరం వరద బాధితులను ఆదుకున్న సునీల్ రెడ్డి**

**నిత్యావసర వస్తువులు పంపిణీ చేసి ఆకలి తీర్చిన అన్నదాత**



మంథని (ప్రశ్న న్యూస్) గత సంవత్సరం జూలై 8 నుంచి 14 వరకు కురిసిన ఎడతెరిపిలేని భారీ వర్షాలకు వరద నీరు ఇళ్లలోకి చేరి వందలాది కుటుంబాలు కట్టుబట్టలతో పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లారు. మంథని పట్టణంలోని దొంతలవాడ, మర్రివాడ, సుభాష్ నగర్, అంబేద్కర్ నగర్, లైన్ గడ్డ ముంపు బాధితులు గౌతమి నగర్ ఆర్ఆర్ గార్డెన్, ఇంటిగ్రేటెడ్ బాయ్స్ హాస్టల్ లో, కాకర్లపల్లి జి పి లో పునరావాస కేంద్రంలో తలదాచుకున్నారు. సూరయ్య పల్లి ఎస్సీ కాలనీకి చెందిన 200 కుటుంబాలు కాకర్లపల్లి పునరావాస కేంద్రానికి తరలి వెళ్లారు. వరదలు తగ్గి ఇళ్లకు చేరిన బాధితులకు ఇళ్లలో ఏమి మిగల్చకుండా వరద నీరు అంతా ఊడ్చుకుపోయింది. విలువైన వస్తువులు, బియ్యం, నిత్యవసర వస్తువులు వర్షార్పణం అయిపోయి వీధిన పడ్డారు. బాధితుల బాధలు చూసి చలించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్ర పట్ల సునీల్ రెడ్డి తన సొంత ఖర్చులతో ప్రతి కుటుంబానికి బియ్యం నిత్యావసర సరుకులు అందజేసి ఆపన్న హస్తం అందించారు. దాదాపు మంథని నియోజకవర్గంలోని వరద బాధితులు అందరికీ మంథని నుంచి తూర్పున గ్రామ గ్రామాన పలిమెల వరకు తన సహాయ సహకారాలు అందించి అన్నదాతగా మన్ననలు పొందారు. ఇప్పుడు వరద నీరు చుట్టుముట్టిన పలు గ్రామాల ప్రజలు సునీల్ రెడ్డి సేవా తత్పరతను గుర్తు చేసుకుంటున్నారు.

## చెరువు నిండింది అలుగు పారింది

**టిఆర్ఎస్ నాయకులు పూజలు చేశారు**



ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్నవర్షంతో ధర్పల్లి ఊరు చెరువు నిండి అలుగు పొర్లుతుంది. ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్ ధర్పల్లి ఎంపీపీ నల్లసారిక హనుమంత్ రెడ్డి, సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాలరాజులతో కలిసి గంగమ్మ తల్లికి పురోహితుని సే పూజలు చేసి టిఆర్ఎస్ నాయకులు, ధర్పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ నాయకులు అందరూ తలో కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు ప్రతి ఏటా లాగే ఈసారి కూడా చెరువు నింపింది పాడిపంటలతో పచ్చగా ఉండడం జరుగుతుందని అన్నారు. ధర్పల్లి జెడ్పిటిసి, జిల్లా ఆర్థిక ప్రణాళిక బోర్డు సభ్యులు, జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు, జిల్లా మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు బాజిరెడ్డి జగన్ మాట్లాడుతూ ఎప్పటిలాగే 10 సంవత్సరాలు నుండి ధర్పల్లి ఊరు చెరువు మినీ ట్యాంక్ బండ్ నిండింది ఈ ఊర చెరువు మీద గంగ పుత్రులు,ముదిరాజులు, రజకులు ఇంకా ఆయకట్టు కింద ఉన్న రైతులు జీవనం సాగిస్తున్నారు వీరందరి తరపున గంగమ్మ తల్లికి కృతజ్ఞతలు తెలియజేశారు. నీళ్లు లేకపోతే కరువు కాటకాలు వస్తాయి కావున నీరు నిండితే పంట పండుతుంది బంగారు మనసున్న మన ముఖ్యమంత్రి కేసీఆర్ గద్దె ఎక్కిన్ను0చి ప్రతి సంవత్సరం ధర్పల్లి చెరువు నిండి పంటలు పండ్డాయి ఆ మహారాజుకు కృతజ్ఞతలుఈ కార్యక్రమంలో ధర్పల్లి ఎంపీపీ నల్ల సారిక హనుమంత్ రెడ్డి, సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాలరాజ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, వీడిసి చైర్మన్ ఆర్గుల రాజేశ్వర్, బంగారు రాము, లింబాగౌడ్, పాము నారాయణ, కస్తూరి శేఖర్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ శేఖర్, గోలెం గంగాదాస్, అబ్దుల్ మస్జిద్, పీసు గంగారెడ్డి, ఒడ్డే సురేష్, టప్పారెడ్డి, సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని వరదలకు బాధ్యులెవరు?

## శాపం ప్రజలకు పాపం లీడర్లదా?



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని నియోజకవర్గం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినప్పటినుండి ఇప్పటివరకు వరద తాకిడికి గురవుతూనే ఉంది కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ఉత్తర తెలంగాణ కు వరంగా మారడం నిజమో కాదో తెలియదు గాని మంథని నియోజక వర్గ ప్రజలు శాపాలు పెడుతున్నారు ఇప్పటివరకు కూడా ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వల్ల ప్రభుత్వం వరదలు వచ్చిన ఇండ్లు పంట పొలాలు, మునిగినప్పటికీ నష్టపరిహారం ఇవ్వకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుంది ఇక్కడి లీడర్ల పాపమొ ప్రజలు చేసుకున్న శాపమొ అని ప్రజలు అందరూ రకరకాలుగా చర్చించుకుంటున్నారు

ఈ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం వల్ల రైతులు భూములు త్యాగం చేయడం వల్ల ఈ ప్రాజెక్టు నిర్మితమైంది ఇప్పుడు ఆ త్యాగం చేసిన రైతులకు న్యాయం జరగడం లేదని ఎంత మొత్తుకున్నా మమ్మల్ని ఎవరు పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా వరదలకు గురయ్యే భూములను ప్రభుత్వమే తీసుకుని మాకు న్యాయం చేయాలని రైతులు, ఈ ప్రాంత వరద బాధితులు ఆవేదనతో బాధపడుతున్నారు ఏది ఏమైనా ఇక్కడున్న ఈ ప్రాంత అధికార ప్రతిపక్ష నాయకులు నిద్రమత్తులో నుంచి మేల్కొని నష్టపోయిన రైతులకు పరిహారం ఇప్పించి న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

## వివిధ హైకోర్టుల్లో 71,000కుపైగా
# పెండింగ్‌లో కేసులు

**న్యూఢిల్లీ :** దేశంలోని న్యాయస్థానాల్లో పెండింగ్ కేసులు పేరుకుపోతున్నాయి. వివిధ హైకోర్టుల్లో 71,000కుపైగా కేసులు 30 ఏండ్లకుపైగా పెండింగ్‌లో ఉన్నట్టు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో వెల్లడించింది. మరోవైపు డిస్ట్రిక్ట్, సబార్డినేట్ కోర్టుల్లో 1.01 లక్షల కేసులు మూడు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్నట్టు తెలిపింది. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఓ ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిచ్చారు. కోర్టుల్లో మొత్తం పెండింగ్ కేసుల సంఖ్య ఐదు కోట్ల మార్క్‌ను దాటినట్టు తెలిపారు.సుప్రీంకోర్టులో జూలై 1 నాటికి 69,766 కేసులు పెండింగ్‌లో ఉన్నట్టు మంత్రి వెల్లడించారు. హైకోర్టుల్లో 60,62,953 కేసులు, డిస్ట్రిక్ట్, సబార్డినేట్ కోర్టుల్లో 4,41,35,357 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. కేసులు పేరుకుపోవడానికి కేవలం న్యాయమూర్తుల కొరత ఒక్కటే కారణం కాదని పేర్కొన్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కేసుల్లో సంక్లిష్టత, బార్, దర్యాప్తు సంస్థలు, సాక్షులు, కక్షిదారులు తదితర భాగస్వామ్యపక్షాల సహకారం వంటి అంశాలు కూడా కేసుల పెండింగ్‌కు కారణమని వివరించారు.

## చంద్రబాబునాయుడు ఆశయసాధనే లక్ష్యం

**- టీడీపీ నేత గొండు శంకర్.**

**శ్రీకాకుళం** టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయసాధనే లక్ష్యంగా అన్నా క్యాంటీన్ ను పునఃప్రారంభించామని ఆ పార్టీ యువనాయకుడు, సర్పంచ్ సంఘం జిల్లా అధ్యక్షుడు గొండు శంకర్ పేర్కొన్నారు. శ్రీకాకుళం నగరంలో అన్నా క్యాంటీన్ ను ప్రారంభించి శుక్రవారం నాటికి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక ఏడు రోడ్ల కూడలిలో వద్ద కేక్ కట్ చేసి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య ఉత్సవాలు నిర్వహించారు.

ముందుగా టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు, దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చంద్రబాబు లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పేదలు, అనాథలు , కూలీలు,చిరుద్యోగుల ఆకలి తీర్చాలన్న సదుద్దేశ్యంతో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడుచంద్రబాబు అన్నాక్యాంటీన్లను ప్రారంభించారన్నారు. 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన జగన్ అన్నాక్యాంటీన్ ఎత్తివేసి పేదల పొట్ట కొట్టారన్నారు. పట్టెడన్నం కోసం పేదలు పడుతున్న కష్టం చూసి చంద్రబాబు ఆశయ సాధనే లక్ష్యంగా తాను నగరంలో మూడు చోట్ల సొంత నిధులతో అన్న క్యాంటీన్ లు పెట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని నాలుగు
## ట్రిపుల్ ఐటీల్లో భర్తీ కానీ 765 సీట్లు

**నూజివీడు** ట్రిపుల్ ఐటీ లో ప్రవేశాల కొరకు రెండో దశ కౌన్సిలింగ్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం, ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీల్లో భారీగా ఖాళీలు మిగిలి పోవడంతో మరోసారి కౌన్సిలింగ్ ద్వారా వాటిని భర్తీ చేయాలని నిర్ణయించారు. ఈ నెల 28 నుండి ఆర్జీయుకేటి వెబ్ సైట్ లో పొందుపరచనున్న రెండోవ దశ కౌన్సిలింగ్ రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుందని, ట్రిపుల్ ఐటీల క్యాంపస్ మార్పులు, నూతన ప్రవేశాలకు అన్ లైన్ దరఖాస్తు చేసుకోవాలని విద్యార్థులకు యూనివర్సిటీ అధికారులు సూచిస్తున్నారు

## తెలంగాణలో కరంటు కోత, కొరత ఉండదు

**- ప్రతి రెండు, మూడు గ్రామాలకు ఒక సబ్ స్టేషన్ నిర్మాణం**

**- మంత్రి నిరంజన్ రెడ్డి**



జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలం, ఉప్పల గ్రామంలోని 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ అబ్రహం, ఆర్ డి ఓ చంద్రకళ, డి ఈ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి మాట్లాడుతూ నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ రంగానిది కీలకపాత్ర. అందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ అడిగిన ప్రతి చోట విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా లేకుంటే పరిశ్రమలు, వర్తక, వాణిజ్యాలు, గృహావసరాలు, వ్యవసాయం మూలంగా కోట్లాది మందికి ఉపాధి లభించేది కాదు. వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ, ఐటీ, పారిశ్రామిక, చేతివృత్తులలో ఉపాధి లభిస్తున్నదని అన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ముందుచూపుతో చేసిన పని ఇది. దేశంలో తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ మొదటిస్థానంలో ఉన్నది. తెలంగాణ దరిదాపులలో కూడా ఇతర రాష్ట్రాలు లేవు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగాన్ని బట్టే అంతగా ప్రజల అవసరాలు తీరుతున్నాయని, అన్ని పనులు జరుగుతున్నాయని అర్థం. అభివృద్ధి సూచికలో ప్రధానమైనది విద్యుత్. వనపర్తి, గద్వాల, నాగర్ కర్నూలు జిల్లాలలో తక్కువ వర్షపాతం నమోదయింది. అయినా వర్షాధార పంటలయిన పత్తి, మొక్కలకు ఎలాంటి ఇబ్బంది లేదు. నెల రోజులు ఈ సారి కాలం ఆలస్యమయింది .. రైతులు వ్యవసాయ అధికారుల సూచన మేరకు సాగుచేయాలి. ఆరుతడి పంటల సాగువైపు రైతులు దృష్టి సారించాలనిఅన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా మొహారం వేడుకలు



**తుగ్గలి** మండల వ్యాప్తంగా మొహారం వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.వివిధ గ్రామాలలో వెలసిన పీర్ల చావిడిలలో పీర్ల స్వాములు కొలువు దీరారు.గురువారం వేకువజామున చిన్న సెరగత్తు వేడుకలు జరుపుకున్నారు.పీర్ల చావిడి ముందు తీసిన గుండంలో మొద్దులు, కొమ్మలు వేసి అగ్ని రగిల్చారు.అగ్ని గుండం చుట్టూ అలాయ్ బలాయ్ ఆడారు.భక్తులు పీర్ల స్వాములకి వెండి,బంగారు ఆభరణాలు, నూతన వస్త్రాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు.మండల కేంద్రమైన తుగ్గలిలో ప్రేత్యేకంగా ఒంటి పీర్ సెరగత్తు వేడుక అంగరంగ వైభవంగా జరిగింది.మేళతాలాలు,డప్పు వాయిద్యాలతొ సెరగత్తు చేశారు.ఈ సందర్భంగా భక్తులు నిండు బిందెలతో వార్పు వేశారు.బంతి పూలు వేస్తూ స్వాగతం పలికారు.పీర్ల స్వామి గ్రామ ప్రజలకు భవిష్యవాణి వినిపించారు. భక్తులు బెల్లం,చెక్కెర,వెండి,బంగారు గొడుగులు, నూతన వస్త్రాలు,పూలమాలలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ డియస్పి శ్రీనివాస్ రెడ్డి,సిఐ రామకృష్ణరెడ్డి ల ఆధ్వర్యంలో తుగ్గలి,జొన్నగిరి,మద్దికేర యస్.ఐ లు మల్లిఖార్జున,రామాంజినేయులు,రిజ్వాన్ భాష లు తమ సిబ్బందితో గట్టి బందోబస్త్ నిర్వహించారు.

# బోయిన్పల్లి మార్కెట్‌లో
# టెండర్‌లో కండీషన్స్ అప్లేయ్

- అన్ని ఇబ్బందులు ఉన్నప్పుడే,
- “5”లక్షలు సొంతం చేసుకున్న కాంట్రాక్టర్.
- ఇప్పుడు ఏం మిగుల్తుందో అర్థం కావడం లేదు.
- అత్యుత్సాహంతో మైనస్ తో
- టెండర్ సొంతం.
- మార్కెట్ పరువూ ప్రతిష్ఠ కి
- భంగం కల్గిస్తు, అవగాహన లేకుండా కాంట్రాక్టు సొంతం.




**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** డాక్టర్ బీ.ఆర్ . అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డు లో అంతా హాస్యాస్పద పనులే కొనసాగుతున్నాయి.గత గుణపాఠాలు పరిగణనలోకి తీసుకొని భవిష్యత్తు ని సరి చేసుకున్న వాళ్లని మనం చూసి ఉంటాం, కానీ బోయిన్పల్లి మార్కెట్లో అది, ఇది ఏమి జాంతానాహీ అంటూ మా రూటే సపరేట్ అంటున్న అధికారులు, పాలకమండలి. అసలు మార్కెట్లో ప్రధానమైన సమస్యలు నాలుగు.మొదటిది ట్రాఫిక్ ప్రాబ్లం,గత కాంట్రాక్టర్ “మై హ్యాండ్ సెక్యూరిటీ సర్వీసెస్.సంస్థ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే, కాంట్రాక్టు లో పన్నెండు మంది సెక్యూరిటీ సిబ్బందితో విధుల్లో ఉండాల్సిందిగా, ఫీల్డ్ పైన మాత్రం ఏడుగురి తో సర్దుతూ కాలం నెట్టుకొచ్చారు.కానీ కమీషన్ ఏజెంట్లకు ట్రాఫిక్ జామ్ తో నరకం అనుభవి స్తున్న పట్టించుకునే నాథుడే లేకపోవడం, చివరికి అధికారులకు,పాలకసభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందించిన ఫలితం శూన్యం అంటూ ఆవేదనా వ్యక్తం చేస్తున్నారు బోయిన్పల్లి ట్రైడర్స్.ఇక రెండో విషయానికి వస్తే చెత్త కాంట్రాక్టు,ఈ చెత్త చిత్తుగా బజారులో నిలువుగా ఇజ్జత్ తీస్తుంది.గతంలో అధికారులు లౌక్యం తో అడుగులు వేస్తూ, జాగ్రత్తగా వ్యవహరిస్తు మార్కెట్ని అభివృద్ధి బాటలో నడిపించేవాళ్లు.అప్పట్లో బోయిన్పల్లి మార్కెట్లో సగటున ఒకరోజు ఎంతలేదన్నా సుమారు పది నుంచి పదిహేను టన్నుల వ్యర్థాలు సేకరించే వారు.పోగు చేసిన చెత్తా జవహర్ నగర్లో ఉన్న డంపింగ్ యార్డ్ కు తరలించేవారు సదరు కాంట్రాక్టర్.అలా చెత్తను జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ కు ఒక లోడ్ తరలిస్తే సుమారు మూడు నుంచి నాలుగు వేల రూపాయల ఖర్చుతో కూడుకున్న వ్యవహారం,అలా నెట్టుకొచ్చిన కాంట్రాక్టర్ , కానీ ప్రస్తుతం బోయిన్పల్లి మార్కెట్లో

చెత్తను బయటకు తీసుకెల్లి కుండా మార్కెట్లో నే బయో గ్యాస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు యార్డు అధికారులు. మార్కెట్లో సేకరించిన చెత్తతో విద్యుత్ ఉత్పత్తి జరిగి యార్డు లో కరెంటు బిల్లులు తక్కువగా రావడంతో కాకుండా, క్యాంటీన్ కి కూడా ఐదు నుంచి ఎనిమిది యూనిట్లు విద్యుత్ సరఫరా చేస్తున్నారు బోయిన్పల్లి అధికారులు.ప్రస్తుతం బోయిన్పల్లి మార్కెట్లో చెత్త కాంట్రాక్టర్లకు కొన్ని నియమ నిబంధనలు పొందుపర్చారు. అవి ఏమిటంటే సదరు కాంట్రాక్టర్ ముఖ్యంగా గమనించాల్సిన విషయం మార్కెట్లో సేకరించిన చెత్తను బయో గ్యాస్ కేంద్రానికి తరలించాలి,అది కూడా ఒక రోజుకు పది టన్నుల వ్యర్థాల ను పొగుజేసి గ్యాస్ కేంద్రానికి తరలించాలి అది రూల్.గత కాంట్రాక్టర్ గడిచిన రెండేళ్లలో చుక్కలు చూడటమే కాకుండా బయో గ్యాస్ కేంద్రానికి అనుకున్నంత వ్యర్థాలను పంపిణీ చేయకపోవడం వల్ల ఉన్నత శ్రేణి అధికారి ఎల్ శ్రీనివాస్ రెండు లక్షల జరిమానా విధించారు.ఇన్ని సమస్యల నావలో నేను ఒడ్డుకు చేరుతానని అతి విశ్వాసం.ఎందుకంటే గత కాంట్రాక్టర్ సొంత జేసిబీ, ట్రాక్టర్ ఉన్న కూడా సర్వే కాలేకపో యారు.నిన్న టెండర్ సొంతం చేసుకున్న సదరు కాంట్రాక్టర్ కి ఎలాంటి సొంత వాహనాలు లేకపోయినా, సగటున ఒకరోజు కు పది టన్నుల వ్యర్థాలు పొగు చేసే శక్తిసామర్థ్యాలు లేకపోయినా కాంట్రాక్టు సొంతం చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు మరికొందరు.మూడో అంశం ఫాకింగ్: ఫాకింగ్ మిషన్లు తో మార్కెట్ యార్డు చుట్టూ ప్రదక్షిణాలు చేసి ఓ మొక్కు మొక్కి మిషిన్ పక్కకుపెడు తున్నారు మేధావి కాంట్రాక్టర్ సిబ్బంది.ఇక నాల్గోది మరుగు దొడ్ల అంశం: మార్కెట్ కి వచ్చిన ప్రజలు ఒక్కసారి టాయిలెట్స్ వైపు వెళ్తే మరోసారి అటువైపు వెళ్లాలంటే ఆమడదూరంలో ఉంటారు. అంత నీచనికృష్టంగా ఉంటాయి మరుగు దొడ్లు. ఇలా ఒకటేమిటి ఎన్నో విషయాలు బహిర్గతం అవుతున్నాయంటే కాంట్రాక్టర్లు పని తీరును కమీషన్ ఏజెంట్లు తప్పుపట్టుతున్నారు.అయిన కూడా సంబంధిత అధికారులు మాత్రం ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తుంటే రాబోయే రోజుల్లో నెంబర్ వన్ మార్కెట్ కాస్తా ఏ స్థాయికి చేరుతుందో అర్థం చేసుకోవచ్చు.ఇప్పటికైనా అధికారులు, పాలకమండలి నిద్ర లేచి టెండర్లో పాల్గొనే వ్యక్తులకి అనుభవం, అవగాహన, సొంత వాహనాలు గత శక్తిసామర్థ్యాలు కల్గిన వార లేద అని తేల్చుకొకుండా రామ్”లో” ప్రైజ్ మనీ ఉంటే చాలానే ఆలోచనలో నుంచి బయటకు రావాలని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.కానీ భవిష్యత్తులో చెత్తతో, సెక్యూరిటీ తో బోయిన్పల్లి కమీషన్ ఏజెంట్లకు తప్పని తిప్పలు.గతం పునరావృతం అవ్వడం ఖాయం అంటున్నారు మేధావులు.ఇద్దరి లోపం ఎంతో మందికి శాపం.

## గుండెరు వాగు ఉద్యృతి..
# కొట్టుకుపోయిన రహదారి



**ఏలూరు** ఏలూరు జిల్లా కామవరపు కోటమండలం కళ్ళచెరువు.లింగపాలెం మండలం ఆసన్నగూడెం గ్రామాలను కలిపే గుండేరు వాగు దాటడానికి తాత్కాలికంగా నిర్మించిన రహదారి గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గుండెరు వాగు ఉధృతి కొట్టుకుపోయింది.ఈ వాగుపై 100 ఎల్లనాడు నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరి గత 5 ఏళ్ళనాడే కుంగిపోయింది.ఈ వంతెన పై నుండి వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచి పోయాయి.అప్పట్లోనే అధికారులు ప్రజాప్రతినిధులు రెండు మండలాల ప్రజల ప్రయాణాలు దృష్టిలో పెట్టుకుని కుంగిపోయిన వంతెన ప్రక్కనే తాత్కాలిక రహదారిః నిర్మించారు.ఈ వర్షాలకు ప్రయాణికులకు. వాహన దారులకు.ఉన్న ఏకైక మార్గం కూడా
వరద ఉధృతి తెగిపోయింది.

# సీజనల్ వ్యాధులు షురూ

**మెదక్ :** వరసగా కురుస్తున్న వర్షాలకు ఇప్పటికే సీజనల్ వ్యాధులు మొదలైయినాయి. మరో వైపు ఇదే వర్షలకు కొన్ని చోట్ల తాగే మంచి నీరు కలుషితం అవుతుండడంతో అస్వస్థతకు గురి అవుతున్నారు కొంతమంది. తాజాగా సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం బలవంతపూర్, దుంపలపల్లి గ్రామాల్లో మంచినీరు కలుషితం అవ్వడంతో రెండు గ్రామాల్లోని 50 మంది తీవ్ర అస్వస్థతకు గురైనారు. నిన్నటి నుండి వాంతులు, విరేచనాలతో ఇబ్బందులు పడ్డారు.పరిస్థితి విషమంగా ఉన్నవారిని రాత్రి సిద్దపేట ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేశారు.. కాగా నేడు దుంపలపల్లి, బల్వంతపూర్ గ్రామాల్లో హెల్త్ క్యాంప్‌లను ఏర్పాటు చేశారు అధికారులు. మళ్ళీ ఏమైనా ప్రమాదం సంభవిస్తే ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఈ హెల్త్ క్యాంప్ లను ఏర్పాటు చేసారు. ఇప్పటికైతే అస్వస్థతకు గురైన వారు అందరూ సేఫ్ గానే ఉన్నారు అని వైద్యులు చెప్పారు..మరో వైపు సీజనల్ వ్యాధులు,కలుషిత నీరు వల్ల ఇబ్బందులు తలెత్తకుండా ఉండడానికి మంచినీటిని వేడి చేసి తాగాలని సూచిస్తున్నారు వైద్యులు.గర్భిణి ఇంటిపై కూలిన కప్పు గర్భిణీపై ఇంటి పైకప్పు కూలడంతో కడుపులోని గర్భస్థ శిశువు మృత్యువాత పడింది. తల్లి పరిస్థితి విషమంగా ఉంది. ఈ విషాదఘటన మెదక్‌లోని మిలట్రీ కాలనీలో బుధవారం (జులై 27) చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే..మెదక్‌లో నివాసం ఉంటోన్న మహ్మద్ సర్వర్ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అతని రెండో కూతురు యాస్మిన్ సుల్తానా ఇటీవల తొలికాన్పు కోసం పుట్టింటికి వచ్చింది. మరో 15 రోజుల్లో ఆమెకు ప్రసవం కావాల్సి ఉండగా ఇంతలో ఘోర ప్రమాదం జరిగింది. బుధవారం అర్ధరాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో భారీ వర్షాలకు ఇంటి పైకప్పు నానిపోయి ఒక్కసారిగా కూలిపోయింది.

ఈ ఘటనలో గర్భిణీ యాస్మిన్, ఆమె తల్లి తీవ్రంగా గాయపడ్డారు. కుటుంబ సభ్యులు హుటాహుటీనా వారిని మెదక్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.వైద్యులు పరిశీలించి యాస్మిన్ కడుపులో గర్భస్థ శిశువు మృతి చెందినట్లు గుర్తించారు. ఆమెను వెంటనే హైదరాబాద్‌కు తరలించాలని సూచించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉంది. ఇక యాస్మిన్ తల్లి చాంద్ సుల్తానా మెదక్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సుల్తానా కుటుంబాన్ని పరామర్శించి లక్ష రూపాయలు అందించారు.

## ములుగు జిల్లా వరదలో
## గల్లంతైన ఎనిమిది మంది మృతి

**ములుగు :** జిల్లాలో రెండు, మూడు రోజులుగా కురుస్తు భారీ వర్షాలకు జనజీవనం స్థంభిచిపోయింది. వాగులు, వంకలు పొంగి పొర్లుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా, ఏటూరు నాగారం మండలం కొండాయి గ్రామంలో గురువారం వరదలో గల్లంతైన ఎనిమిది మంది మృతి చెందారు. శుక్రవారం ఉదయం గల్లంతైన వ్యక్తులలో నాలుగు మృతదేహాలు లభించగా మధ్యాహ్నం వరకు మరో నాలుగు మృతదేహాలు లభించినట్లు సమాచారం.దీంతో గడిచిన 24 గంటల్లో ములుగు జిల్లాలో తొమ్మిది మంది వ్యక్తులు వరదల కారణంగా మృతి చెందారు. వర్షం కొంత తెరిపివ్వడంతో జలదిగ్బందంలో చిక్కుకుని మునిగిపోయిన ఇండ్లు తేలాయి. గ్రామంలో ఎక్కడ చూసినా రోడ్లు ధ్వంసమైపోయాయి. వరద ఉధృతికి పలుచోట్ల రహదారి కొట్టుకుపోయాయి. ప్రజా ప్రతినిధులు, అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. బాధితులకు ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## శ్రీశైల దేవస్థానంలో భక్తులు ఆన్లైన్ ద్వారా మరింత సులభతరంగా

**శ్రీశైలం** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారి శ్రీశైల దేవస్థానంలో భక్తులకు ఆన్లైన్ ద్వారా మరింత సులభకరంగా

శ్రీ స్వామి అమ్మవార్ల అర్జిత సేవా టికెట్లు మరియు శ్రీ స్వామివారి స్పర్శ దర్శనం టికెట్లు పొందేందుకు శ్రీశైల దేవస్థానం వారు తెలుసుకునేందుకు రూపొందించిన శ్రీశైల యాప్ దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆవిష్కరించారు.ఈ యాప్ లో మరో రెండు మూడు రోజుల్లో ప్లే స్టోర్ ద్వారా భక్తులు డౌన్లోడ్ చేసుకోవచ్చు అని శ్రీశైల దేవస్థానం ఈవో ఎస్ లావన్న మరియు దేవాదాయ శాఖ మంత్రి తెలిపారు

## గోదావరి ఉగ్రరూపం

**ఆచంట** ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి క్రమేపీ ఉగ్రరూపం దాలుస్తోంది. జిల్లాలోని లంక గ్రామాలకు వరద నీరు చుట్టుముడుతోంది. ఆచంట మండలంలోని అయోధ్యలంక బీసీకాలనీ, పుచ్చల్లంక, రావిలంక పల్లపు ప్రాంతాల్లో అధిక మొత్తంలో చేరిన వరద నీరు చేరింది.

లంక గ్రామాల్లోకి నీరు చేరడంతో రాక పోకలు లేక స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తీరం వెంబడి సిద్ధాంతం నుంచి ఆచంట మండలం వరకు లంక భూములు ముంపు బారిన పడ్డాయి.గోదావరి ఉగ్రరూపం వైపు అడుగులు వేస్తుండటంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు రైతులు.ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటి మట్టం 14 అడుగులు దాటడంతో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు అధికారులు.

మరో పక్క అధికార యంత్రాంగం కూడా అప్రమత్తమై లంక గ్రామాల్లో పర్యవేక్షణకు అధికారులను నియమించారు.గంట గంటకు వరద ఉధృతి పెరుగుతుండంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయాందోళనలో బిక్కు బిక్కు మంటూ జీవనం కొనసాగిస్తున్నారు లంక గ్రామస్తులు.పల్లపు ప్రాంతాలు అయిన అయొద్యలంక , పుచల్లంక, మర్రిమూల గ్రామాల ప్రజలను అత్యవసరంగా ఖాళీ చేయించారు అధికారులు. ఇళ్లు నాలుగు రోజులుగా నీటిలో నానుతుండంతో పూరిళ్లలో నివాసం ఉంటున్న వారిని అలర్ట్ చేసి అత్యవసరంగా సహాయ శిబిరాలకు,పునరావాస కేంద్రాలకు తరలించారు అధికారులు.

# సిట్టింగ్‌లకే సీట్లివ్వాలని విపక్షాల సవాళ్లు

మారే చాన్స్ ఉంది. అప్పటికే ఆర్థికంగా బలోపేతం అయి ఉంటారు.. పార్టీ క్యాడర్ చాలా వరకూ వారి వెంటే ఉంటుంది. అందుకే సిట్టింగ్ అభ్యర్థుల్ని మార్చడం కూడా రెండు వైపులా పదునున్న వ్యూహం లాంటిదే.

### సిట్టింగ్ ఎమ్మెల్యేల్ని మార్చాలనే ఉద్దేశంలోనే ఉన్నారా.?

సిట్టింగ్ ఎమ్మెల్యేల్ని మార్చాలా వద్దా అన్న డైలమాలో కేసీఆర్ ఉన్నారని ఇటీవలి కాలంలో బీఆర్ఎస్ ముఖ్య నేతల ప్రకటలను బట్టి అర్థమవుతుంది. బీఆర్ఎస్ కు ప్రశాంత్ కిషోర్ టీమ్ పని చేసినప్పుడు సర్వేల ద్వారానే టిక్కెట్లు వస్తాయని కనీసం యాభై మందికి మొండి చేయి అని చెప్పారు. తర్వాత కొంత మందికి తప్ప అందరికీ టిక్కెట్లు ఖాయమని చెబుతున్నారు. కానీ కేసీఆర్ భారీగా టిక్కెట్లు నిరాకరించబోతున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. వీరందరికి టిక్కెట్లు నిరాకరించడం వల్ల వచ్చే తిరుగుబాటును తగ్గించడానికే కేసీఆర్ వ్యూహాత్మక ప్రయత్నాలు చేస్తున్నారని చెబుతున్నారు. 2018లో ముందస్తుకు వెళ్లాలనుకున్నప్పుడు కేసీఆర్ కేవలం ముగ్గురంటే ముగ్గురికి మాత్రమే టిక్కెట్లు నిరాకరించారు. వారు బాబూమోహన్, బొడిగే శోభ, ఓదెలు. వీరు ముగ్గురూ తిరుగుబాటు చేశారు. ఇద్దరు బీజేపీలో చేరారు. ఒకరు సర్దుకున్నప్పటికీ.. తర్వాత రకరకాల పార్టీలు మారారు. అంటే టిక్కెట్లు నిరాకరించిన ముగ్గురూ వ్యతిరేకమయ్యారు. నిజానికి వీరు నియోజకవర్గాల్లో బలమైన నేతలు కాదు, పార్టీ బలమే వీరి బలం. అదే నియోజకవర్గాల్లో పలుకుబడి ఉన్న నేతలకు టిక్కెట్లు నిరాకరిస్తే తిరుగుబాటు చేయకుండా ఉంటారా ? అదే బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఆందోళనగా భావిస్తున్నారు.

### బీఆర్ఎస్ అసంతృప్తులకు చాయిస్‌గా రెండు పార్టీలు

సిట్టింగ్‌లకు సీట్లు ఇవ్వకపోతే బీఆర్ఎస్‌లో తిరుగుబాట్లు ఎక్కువ ఉంటాయన్న అభిప్రాయం రావడానికి మరో కారణం ప్రత్యామ్నాయంగా రెండు పార్టీలు రెడీగా ఉండటం. గతంలో ఎప్పుడూ ఎదుర్కోనంత గట్టి ఫైట్ ను ఈ సారి బీఆర్ఎస్ ఎదుర్కొంటోంది. గతంలో బీఆర్ఎస్ ఓవర్ లోడ్ అయినప్పటికీ అధికారం అందని పార్టీలోకి వెళ్లడం ఎందుకని చాలా మంది రాజీ పడిపోయారు. కానీ ఈ సారి అలాంటి పరిస్థితి లేదు. ఎదురుగా కాంగ్రెస్ , బీజేపీ అనే రెండు పక్షాలు ప్రత్యామ్నాయంగా ఉన్నాయి. బీఆర్ఎస్ ను దెబ్బకొట్టాడనికైనా ఆ పార్టీ టిక్కెట్లు నిరాకరించేవారిని పిలిచి మరీ టిక్కెట్లు ఇవ్వడానికి ఈరెండూ రెడీగా ఉంటాయి. అందుకే ద్విముఖ వ్యూహంతోనే రేవంత్ రెడ్డి సిట్టింగ్‌లకు సీట్లివ్వాలని సవాల్ చేస్తున్నారు. కేసీఆర్ ఎలా కౌంటర్ ఇవ్వబోతున్నారన్నది కీలకం.

# దేశీయ కంపెనీలకు గుడ్‌న్యూస్

అధికారులు చెబుతున్నారు. తొలి దశలో అమెరికా, బ్రిటన్, కెనడా, స్విట్జర్లాండ్ వంటి దేశాల్లో లిస్టింగ్ కు అవకాశమివ్వనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఓ కంపెనీ విదేశీ మార్కెట్లో అడుగు పెట్టాలంటే దేశీయంగా లిస్ట్ కావాలి. కేంద్రం నిర్ణయంతో ఇకపై నేరుగా విదేశీ స్టాక్ ఎక్స్ఛేంజిల్లో లిస్టింగ్ కు వీలుంటుంది.

# ఔటర్ పోరులో బీఆర్ఎస్‌పై గెలుపు

మొదలుపెట్టారు. ఆ కంపెనీ పుట్టుపూర్వోత్తరాలు, దివాళా తీసిన విధానంపై వరుస విలేఖరుల సమావేశాల్లో కడిగి పారేశారు. ఇంతే కాకుండా ప్రభుత్వం ఆ ఔటర్ రింగ్ రోడ్డు టెండర్ వ్యవహారాలను తనకు చెప్పాలని సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.

### రేవంత్ కోర్టుకు వెళ్లడంతో

అయితే రేవంత్‌రెడ్డి కోరిన విషయాలను ప్రభుత్వం ఇవ్వలేదు. పైగా తమకు పనితీరును రేవంత్‌రెడ్డి తప్పుపడుతున్నారని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారి అరవింద్‌కుమార్ ఘాటైన లేఖను రేవంత్‌కు రాశారు. అయితే ఈ వ్యవహారం వెనుక కేటీఆర్ ఉన్నారని, ప్రభుత్వ సంపదను కాంట్రాక్టర్లకు దోచి పెడుతున్నారని ఆరోపించారు. మహారాష్ట్రలో రాజకీయంగా ఎదిగేందుకు అక్కడి కంపెనీకి అంత తక్కువ ధరకు ఔటర్‌ను కట్టబెట్టారని ధ్వజమెత్తారు. ఒకనొక దశలో కొత్తగా నిర్మించిన సెక్రటేరియట్‌కు వెళ్లేందుకు యత్నించగా అక్కడి పోలీస్ సిబ్బంది రేవంత్‌ను అడ్డుకున్నారు. దీంతో రేవంత్ హైకోర్టుకు వెళ్లారు.

### ఎంపీ వివరాలు అడిగితే ఇవ్వకపోవడం ఏంటి?

ఈ కేసును స్వీకరించిన రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం విచారిందిచింది. ఈసందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. ' ఎంపీ వివరాలు అడిగితే ఇవ్వకపోవడం ఏంటి?, ఆర్టీఐ ఉన్నది దేనికి?, ప్రతిపక్షాలకు వివరాలు ఇవ్వకపోతే వారు ఎలా మాట్లాడతారంటూ' ప్రశ్నించింది. రెండు వారాల్లోగా రేవంత్ అడిగిన వివరాలు ఇవ్వాలని ప్రభుత్వానికి ఘాటుగా సూచించింది. 'ఔటర్ రింగ్ రోడ్డు టెండర్లకు సంబంధించి గత నెల 14న దరఖాస్తు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇలా అయితే ఎలా?, అధికారుల తీరు ఆర్టీఐ చట్టంతో పాటు, రాజ్యాంగంలోని ఆర్టికల్ 14ను కూడా ఉల్లంఘించడం కూడా అవుతుందని' హైకోర్టు వ్యాఖ్యానించింది.

### అరకొర సమాచారం ఇచ్చారు

తాను మే 1న తొలిసారి దరఖాస్తు చేయగా , మే 23న అరకొర సమాచారం ఇచ్చారని అప్పట్లో రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దీంతో ఆయన జూన్ 14న మరోసారి అధికారులకు దరఖాస్తు చేశారు. ఓఆర్ఆర్ లీజు నివేదికలు, 30 ఏళ్లకు ఇవ్వడంపై మంత్రిమండలి నిర్ణయం, 2021-22, 2022-23 సంవత్సరాలలో ఆర్జించిన మొత్తం ఆదాయానికి సంబంధించి సమాచారం మొత్తం ఇవ్వాలని రేవంత్‌రెడ్డి కోరారు. లీజు పారదర్శకంగా జరిగిందా? లేదా? అని తెలుసుకోవడానికి ఈ సమాచారం కీలకమని రేవంత్ దరఖాస్తులో పేర్కొన్నారు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ముఖ్య కార్యదర్శి, హైదరాబాద్ మెట్రో పాలిటన్ డెవలప్‌మెంట్ అ?థారిటీ(హెఎండీఏ), హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ప్రజా సంబంధాల అధికారి, ఎండీ(ఎఫ్ఏసీ)లను రేవంత్ ప్రతివాదులు గా పేర్కొన్నారు. కాగా, ఓఆర్ఆర్ నిర్వహణ, టోల్ వసూళ్లు బాధ్యతలను 30 ఏళ్ల పాటు ఐఆర్‌బీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ లిమిటెడ్, ఐఆర్‌బీ గోల్కొండ ఎక్స్‌ప్రెస్ వే లిమిటెడ్‌లకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం వల్లే ఈ రచ్చంతా జరుగుతోంది.

# ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం

పిటిషన్‌లో కవిత పేర్కొన్నారు. పిటిషన్‌లో నళిని చిదంబరం కేసును కూడా కవిత జత చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ సంజయ్ కిషన్ కౌర్ ధర్మాసనం కవిత పిటిషన్‌ను పరిగణలోకి తీసుకుంది. కవిత పిటిషన్‌పై 6 వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఈడీకి ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఆ తర్వాత 2 వారాల్లో రిజోయిండర్ దాఖలు చేయాలని కవితకు సూచించింది. కాగా ఎమ్మెల్సీ కవిత తరఫున సీనియర్ న్యాయవాదలు కపిల్ సిబల్, ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. వీళ్లతో పాటు విచారణకు తెలంగాణ అదనపు అడ్వకేట్ జనరల్ జే రామచందర్ రావు కూడా హాజరయ్యారు.

# పోలవరానికి జగనే శని

మండిపడ్డారు.

### ప్రమాణస్వీకారం రోజునే పోలవరం పనులు నిలిపివేసిన సీఎం జగన్

ప్రమాణ స్వీకారం రోజునే పోలవరం పనులను నిలిపేసిన ఘనత జగన్‌దేనని చంద్రబాబు ఎద్దేవా చేశారు. సుమారు 15 నెలల పాటు పోలవరం వద్ద ఎలాంటి నిర్మాణ సంస్థ లేకుండా చేశారన్నారు. కాంట్రాక్టరును మార్చొద్దని పీపీఏ చెప్పినా జగన్ వినలేదన్నారు. పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ చెప్పినా మూరు?డు కాంట్రాక్టరును మార్చారని జగన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాటి వైఎస్ ప్రభుత్వం వేసిన చిక్కుముళ్లను విడదీసి పోలవరం నిర్మాణం చేపట్టామన్నారు. పోలవరం నిమిత్తం టీడీపీ హయాంలో 11,537 కోట్లు ఖర్చు పెడితే.. జగన్ కేవలం రూ. 4611 కోట్లతో సరిపెట్టారన్నారు.

టీడీపీ హయాంలో 45.72 మీటర్ల ఎత్తున పోలవరం నిర్మించాలనుకుంటే.. జగన్ 41.15 మీటర్ల ఎత్తుతోనే సరిపెడుతూ రాష్ట్రానికి ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు.

**ఏపీ జీవనాడిని ధ్వంసం చేసిన జగన్** పోలవరం తరతరాల ఆకాంక్ష అని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. ధవళేశ్వరం ఆనకట్ట కంటే ముందే పోలవరం నిర్మించాలనే ప్రతిపాదన ఉందన్నారు. పోలవరం రాష్ట్రానికి ఓ వరమన్నారు. పోలవరానికి జగనే శని అని.. అహంకారంతో పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారన్నారు.

శని పోతే తప్ప పోలవరం కల సాకారం కాదన్నారు. పోలవరం పూర్తైతే ఏపీలోని అన్ని ప్రాజెక్టులకు నీళ్లివ్వొచ్చని చంద్రబాబు పేర్కొన్నారు. లక్షల ఎకరాల్లో పంటలకు, పరిశ్రమల అవసరాలకు నీటి సౌకర్యం కల్పించవచ్చన్నారు. విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చన్నారు.

**ఆగస్టు 1 నుండి చంద్రబాబు ప్రాజెక్టుల పరిశీలన** టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల పరిశీలనకు వెళ్లనున్నారు. ఆగస్టు 1వ తేదీ నుంచి రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల సందర్శన ఉంటుందని, 3న గండికోట రిజర్వాయర్ పరిశీలన తర్వాత అనంతపురం జిల్లాకువస్తారు. 4న కళ్యాణదుర్గంలో బైరవానితిప్ప ప్రాజెక్టు, పేరూర్‌లో ఇతర ప్రాజెక్టులు పరిశీలిస్తారు. వరుసగా రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులనూ పరిశీలించాలని చంద్రబాబు నిర్ణయించారు. పోలవరం ప్రాజెక్టను కూడా సందర్శించే అవకాశం ఉంది.

# ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం

ఈ పిటిషన్లను విచారణకు స్వీకరించిన హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించింది. భారీ వర్షాల కారణంగా పోటెత్తిన్న వరదల్లో చాలా మంది చిక్కుకున్నట్టు తెలుస్తోందని అలా చిక్కుకున్న బాధితులకు ఎలాంటి ఆసరా కల్పిస్తున్నారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. ఎన్నికల కోసం వార్ రూమ్స్ ఏర్పాటు చేస్తుంటారు కదా మరి వరదల కోసం ఎందుకు కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయట్లేదని కేసీఆర్ సర్కారుకు సూటి ప్రశ్న వేసింది. వరదల్లో చిక్కుకున్న బాధితులకు తక్షణమే సాయం అదించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కడెం ప్రాజెక్టులో నీటి మట్టం ప్రమాదకర స్థాయికి చేరుకున్న నేపథ్యంలో దిగువన ఉన్న గ్రామాల ప్రజలను రక్షించాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. వరద బాధితుల కోసం చేపడుతున్న సహాయ చర్యలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. వరద ప్రాంతాల్లో ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలపాలంది. వరదల్లో ఎంత మంది మరణించారు.? ఆ కుటుంబాలకు పరిహారం చెల్లించారా.? ముంపు ప్రాంతాల నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారా లేదా.? పునరావాస కేంద్రాల్లో ఎలాంటి సదుపాయాలు కల్పించారో కూడా న్యాయస్థానానికి తెలియజేయాలని ఆదేశించింది. వరదలపై పర్యవేక్షణతో పాటు చిక్కుకున్నవారికి సాయం చేసేందుకు కంట్రోల్ రూం ఏర్పాటు చేశారా లాంటి అంశాలతో ఈ నెల 31 వరకు పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచరణను సోమవారానికి వాయిదా వేసింది.

# పిట్టలదొర పాలన ఇలాగే ఉంటుంది

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) భారీ వర్షాలకు ఊళ్లు మునిగినా, ఇళ్లు కూలినా, జనం వరదల్లో పడి కొట్టుకుపోయినా దొర గడీ దాటి బయటకు రాడని, జనాన్ని ఆదుకోడని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. ఆమె తన సోషల్ మీడియా వేదిక ఫేస్‌బుక్ ద్వారా కేసీఆర్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాలు తగ్గిన తర్వాత చుట్టం చూపుగా హెలికాప్టర్లో చక్కర్లు కొడతారని, ఆదుకుంటామని గప్పాలు కొడతారని, ఇంటికి పదివేలు, పంటకు పదివేలు అనే ప్రకటనలు ఇచ్చి, తిరిగి ఫామ్ హౌస్ వచ్చి మొద్దనిద్ర పోతాడని ఘాటు వ్యాఖ్యలు చేశారు. తొమ్మిదేళ్లుగా భారీ వర్షాలకు, అకాల వర్షాలకు వేల కోట్ల పరిహారం అని చెప్పడే కానీ రూపాయి ఇచ్చింది లేదన్నారు. కనీసం వరదల్లో కొట్టుకుపోయిన వారి కుటుంబాలను ఆదుకున్నదీ లేదన్నారు. ఓట్ల కోసం డల్లాస్, ఇస్తాంబుల్, లండన్ అంటూ కల్లబొల్లి మాటలు చెప్పడం వరదల్లో జనాన్ని నిండా ముంచడం ఇదే పిట్టల దొర పాలన అని ఎద్దేవా చేశారు. వరదల్లో వరంగల్ మునగకుండా మాస్టర్ ప్లాన్ అని మూడేళ్ళ కిందట ప్రకటించినా ఫైల్ కదలలేదన్నారు. రూ.250 కోట్లు తక్షణం ఇవ్వమని అడిగితే పైసా ఇవ్వలేదన్నారు. రూ.1000 కోట్లతో భద్రాచలం కరకట్ట అంటూ హామీని ఇచ్చి, గోదాట్లో కలిపేశాడన్నారు. ఏడాదిగా గేట్లు మొరాయించినా కడెం ప్రాజెక్టును పట్టించుకోలేదన్నారు. పర్యటనకు వెళ్లిన మంత్రులు దేవుడే దిక్కని చెబుతున్న మాటలు వారి విజనరీ పాలనకు నిదర్శనమని షర్మిల ఎద్దేవా చేశారు. ప్రశ్నించే ప్రతిపక్షాలది చిల్లర రాజకీయం అంటారని, మరి జనాలను వరదల్లో పెట్టి, బురదలోకి నెట్టిన అధికార పార్టీ చేసేదాన్ని ఏమనాలి దొరా? అని ప్రశ్నించారు. కనీసం ఎన్నికల ముందు అయినా, వర్షాలతో సర్వం కోల్పోయిన వారిని ఆదుకోవాలని, చనిపోయిన కుటుంబాలకు పరిహారం ఇవ్వాలని, కూలిపోయిన ఇళ్ల స్థానంలో పక్కా ఇళ్లు కట్టించాలని తాము డిమాండ్ చేస్తున్నామని షర్మిల పేర్కొన్నారు.

# భద్రాచలం వద్ద ఉగ్ర గోదావరి

భద్రాచలం (ప్రశ్న న్యూస్) భారీ వర్షాలతో గోదావరి మహోగ్రరూపం దాల్చుతోంది. గురువారం సాయంత్రం వరకు తగ్గుముఖం పట్టిన ప్రవాహం అర్ధరాత్రి నుంచి మళ్లీ పెరుగుతూ వచ్చింది. శుక్రవారం రాత్రి 7 గంటలకు గోదావరి నీటి మట్టం 52.1 అడుగుల వద్ద ప్రవహించింది. రాత్రి 9 గంటలకు గోదావరి నీటిమట్టం 53 అడుగులకు చేరింది. గోదావరి నీటిమట్టం 53.1 అడుగులకు చేరడంతో అధికారులు మూడో(చివరి) ప్రమాద హెచ్చరికను జారీ చేయనున్నారు. భద్రాచలంతోపాటు లోతట్టు గ్రామాల్లోని ప్రజలను అప్రమత్తం చేస్తూ పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. ఇప్పటి వరకు 49 పునరావాస కేంద్రాలకు 4,900 మందిని తరలించినట్లు అధికారులు తెలిపారు.గోదావరి నీటిమట్టం పెరగడంతో స్నానఘట్టాల ప్రాంతం మొత్తం వరదనీటిలో మునిగింది. గోదావరి ఒడ్డుకు ఎవరూ వెళ్లకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. భద్రాచలం నుంచి సమీప మండలాలైన దుమ్ముగూడెం, చర్ల, వాజేడు, వెంకటాపురం, ముంపు మండలాలైన కోనవరం, వీఆర్ పురం, చింతూరు మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గోదావరి నీటిమట్టం 56 నుంచి 58 అడుగులకు చేరే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఇప్పటికే యంత్రాంగం 430 గ్రామాలకు చెందిన ప్రజలను 40 పునరావాస కేంద్రాలకు తరలించారు. మరోవైపు, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఎప్పటికప్పుడు వరద పరిస్థితులను సమీక్షిస్తున్నారు. గుండాల మండలం ముత్తాపురంలో వరదలో చిక్కుకున్న 12 మందిని రక్షించిన ఐదుగురు గజ ఈతగాళ్లను మల్టీ జోన్ -1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి అభినందించి నగదు ప్రోత్సాహకాలను అందించారు. భద్రాచలం వద్ద వరదనీటి ప్రవాహం పెరుగుతుండటంతో పట్టణ ప్రాంతంలోని విస్తా క్లాంప్లెక్స్, దేవాలయ ప్రాంగణ పరిధిలోకి వరద చేరకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.లోతట్టు ప్రాంతాల్లో చేరిన వరద నీటిని మోటర్ల ద్వారా తిరిగి గోదావరిలోకి మళ్లిస్తున్నారు. పునరావాస కేంద్రాల్లో వైద్యశిబిరాలను ఏర్పాటు చేశారు. వరద తగ్గుముఖం పట్టే ప్రాంతాల్లో తక్షణం శానిటేషన్ చేయించేలా అధికారులు చర్యలు చేపట్టారు.

## ఆగస్టు 3 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

ఉపయోగించుకోవాలని చూస్తున్నాయి. కేసీఆర్ నెరవేర్చని హామీలు, ప్రజల సమస్యలపై ప్రభుత్వానికి నిలదీయనున్నాయి. వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం, వదర బాధితులకు సాయం, రాష్ట్రంలోని ఇతర సమస్యలపై చర్చించాల్సిందిగా ప్రతిపక్ష పార్టీలు పట్టుబట్టే అవకాశముంది. ఎన్నికలు ముందు జరుగుతున్న చివరి సమావేశాలు కావడంతో వాడివేడిగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఈ నెల 31న తెలంగాణ కేబినెట్ సమావేశం జరగనుండగా ఈ సమావేశంలో అసెంబ్లీలో చర్చించాల్సిన అంశాలపై ప్రభుత్వం తుది నిర్ణయానికి రానుంది. ఇక గతంలో బీజేపీ టార్గెట్‌గా రాజకీయం నడిపిన కేసీఆర్ ఇటీవల రూటు మార్చారు. బీజేపీని వదిలేసి కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తూ వస్తున్నారు. బీజేపీ పట్ల సాఫ్ట్ కార్నర్ ప్రదర్శిస్తున్నారు. గతంలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్రం పట్ల కేంద్రం ప్రదర్శిస్తున్న తీరును ఎండగట్టారు. నిధుల విషయంలో తెలంగాణను పట్టించుకోవడం లేదని, అన్యాయం చేస్తున్నారంటూ కేంద్ర ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో బీజేపీ పట్ల కేసీఆర్ వైఖరి ఏంటనేది తెలిసే అవకాశముంది. బీజేపీని టార్గెట్ చేస్తారా? లేదా కాంగ్రెస్‌పై గురి పెడతారా? అనేది తేలనుంది. దీంతో ఈ అసెంబ్లీ సమావేశాల కోసం రాజకీయ వర్గాలు ఎదురుచూస్తున్నాయి.

# భారీ వర్షాలపై సమీక్ష

అల్లూరి సీతారామరాజు, ఏలూరు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సీఎం వైఎస్ జగన్ కోరారు. ప్రస్తుతం భద్రాచలం వద్ద నీటిమట్టం 49.60 అడుగులు ఉందని, రేపు ఇది 53.81 అడుగులకు చేరుకునే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తోందన్నారు. ధవళేశ్వరం వద్ద నీటి ప్రవాహం ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో 13 లక్షల క్యూసెక్కులు ఉందని, ఇది రేపటికి సుమారు 16 లక్షలకు చేరుకుని ఆ తర్వాత తగ్గుతుందన్నారు.కలెక్టర్లు అన్ని జాగ్రత్తలూ తీసుకోవాలని, వరద ప్రభావం ఉన్న ప్రాంతాల్లో సహాయ పునరావాసం కార్యక్రమాలు అత్యంత సమర్థవంతంగా సాగాలని సీఎం జగన్ ఆదేశించారు. అధికారులు మానవీయ కోణంలో సహాయం అందించాలన్నారు. ఉండాల్సినదాని కన్నా ఎక్కువగా మానవత్వంతో పనిచేయాలని, దీన్ని అందరూ దృష్టిలో పెట్టుకోవాలన్నారు. ఒక్కరూపాయి అదనంగా ఖర్చు చేసినా, బాధితులకు అండగా ఉండాలన్నారు. వారి పట్ల మానవతాధృక్పథంతో వ్యవహరించాలని, కలెక్టర్లు మాకు మంచి చేశారు అన్న మాటే వినిపించాలన్నారు. బాధితులకు సహాయశిబిరాల్లో మంచి సదుపాయాలు కల్పించాలని, శిబిరాల్లో అధికారులు ఉంటే.. ఎలాంటి సదుపాయాలు కావాలనుకుంటారో అలాంటి సదుపాయాలన్నీ కూడా కల్పించాలన్నారు. సహాయ శిబిరాల నుంచి బాధితులను తిరిగి ఇళ్లకు పంపించేటప్పుడు ప్రతి కుటుంబానికి రూ.2వేలు రూపాయలు ఇవ్వాలని, వ్యక్తులైతే రూ.1000లు ఇవ్వాలని ఆదేశించారు. మరో ముఖ్యమైన అంశం కచ్చా ఇళ్ల విషయంలో కలెక్టర్లు మానవీయ ధృక్పథంతో ఉండాలని, ఉదారంగా వ్యవహించాలని ఆదేశించారు. కచ్చా ఇళ్లనుంచి సహాయ శిబిరాలకు వచ్చినవారిని వారిని తిరిగి ఇళ్ళకు పంపించేటప్పుడు వారికి రూ.10వేల రూపాయలు ఇవ్వాలని, ఇది తిరిగి కచ్చా ఇంటిని నిర్మించుకోవడానికి వారికి ఉపయోగపడుతుందన్నారు. అలా చేయకపోతే వాళ్లు ఎక్కడికి పోవాలో తెలియదన్నారు.

# మేమున్నాం హైదరాబాద్ రెడ్ క్రాస్

**హైదరాబాద్** గత కొన్ని రోజులుగా కురుస్తున్న వానలకు ఆసిఫ్ నగర్ మండలం, గుఫ్ప నగర్ లో గోడ కూలి నిర్వసితులైన కుటుంబ లాకు మేమున్నామని హైదరాబాద్ రెడ్ క్రాస్ ముందుకు వచ్చి హుటాహుటిన నాన్యత గల వంట పాత్రలు, నిత్యావసర సరుకులు, తాత్కాలికంగా తల దాచుకోవడానికి తాడిపత్రి ని ఆసిఫ్‌నగర్ ఎమ్మార్వో షేక్ ఫర్వీన్ సమక్షం లో రెడ్‌క్రాస్ చైర్మన్ మామిడి భీంరెడ్డి అధ్వర్యంలో వితరణ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమనీ లో ఎంసీ సభ్యులు జయవీర్, వీరమణి, వినయ్ కిషోర్, రాధాకృష్ణ, పాశం జ్యోతి, చీకూరి లీలావతి, సుప్రబ, కల్పనాదత్త పాల్గొన్నారు.

# త్యాగాలకు ప్రతీక మొహర్రం పండుగ

### - బీఆర్ఎస్ రాష్ట్ర నేత డాక్టర్.కల్వకుంట్ల సంజయ్

**కోరుట్ల** త్యాగాలకు ప్రతీక మొహర్రం పండుగని బీఆర్ఎస్ రాష్ట్ర నేత డాక్టర్.కల్వకుంట్ల సంజయ్ అన్నారు.. మొహర్రం మోసాన్ని పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని ఐలాపూర్ దర్వాజా వద్ద గల పీరీల మసీద్ లో ఏర్పాటు చేసిన పీర్లను దర్శించుకుని,ఊదు, బెల్లం సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు..నియోజకవర్గ ప్రజలుప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయు ఆరోగ్యాలతో ఉండాలని మొక్కులు చెల్లించుకున్నట్లు డాక్టర్ సంజయ్ తెలిపారు..కులాలకు అతీతంగా గ్రామ, గ్రామలల్లో పీర్ల పండుగ ఘనంగా జరుపుకుంటామని, కుల ,మతతేడా లేకుండా పీర్లను పూజిస్తారని, ప్రతి సంవత్సరం ఈ పండుగను ఘనంగా నిర్వహించుకుంటామన్నారు. వారితోపాటుగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్, మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీద పవన్, కౌన్సిలర్లు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అనాధ శవానికి అన్నం సేవ

**ఖమ్మం** డోర్నకల్ జంక్షన్- ఖమ్మం మధ్య రైలు పట్టాల వెంబడి గుర్తు తెలియని వ్యక్తి (55) మృతదేహాన్ని జీఆర్పీ పోలీసులు గుర్తించారు. రైలులో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు జారి పడి మరణించి ఉంటాడని అనుమానిస్తున్నారు. దీనిపై సమాచారం అందుకున్న ఖమ్మంకు చెందిన అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. అన్నం శ్రీనివాస్ రావు తన బృందంతో మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. ఆ ప్రాంతానికి వాహనం వెళ్లేందుకు దారి అనువుగా లేకపోవడంతో అన్నం ఫౌండేషన్ సభ్యుడు పాషాతో కలిసి కాలినడకన వెళ్లారు. పాత చీరలతో కర్రకు మృతదేహాన్ని కట్టి పట్టాల వెంట జోరువానలో రెండున్నర కిలోమీటర్లు భుజాలపై మోసు కొచ్చి అన్నం ఫౌండేషన్ అన్నం శ్రీనివాసరావు మానవత్వం చాటుకున్నారు.

# మూసి ప్రాజెక్టును పరిశీలించిన కలెక్టర్

**నల్గోండ** నల్గొండ జిల్లా కేతేపల్లి మండలంలోని మూసి ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ కర్ణన్ శుక్రవారం సందర్శించారు. మూసి ప్రాజెక్ట్ ఎగువన ఉన్న హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గాను మూసీ ప్రాజెక్టుకు వరద ప్రవాహం వస్తోంది. మూసి ప్రాజెక్ట్ కు వస్తున్నా ఇన్ ఫ్లో ఎంత, అవుట్ ఫ్లో ఎంత అన్న పూర్తి వివరాలు కలెక్టర్ తెలుసుకున్నారు. మూసి ప్రాజెక్ట్ కు పెద్ద మొత్తంలో వరద వచ్చిన ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశించారు. మూసి ప్రాజెక్ట్ 8 క్రస్టు గేట్లను ఏడు ఫీట్ల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. మూసి ప్రాజెక్ట్ దిగువన ఉన్న గ్రామాల ప్రజలు మూసి నీటి లోకి దిగకూడదని, జాలర్లు చేపల వేటకు వెళ్లకూడదని హెచ్చరికలు జారీ చేసారు.

# జీహెచ్‌ఎంసి ముందు టీపీసీసీ ధర్నా



**హైదరాబాద్** శుక్రవారం నాడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ కార్యాలయం ముట్టడి జరిగింది. అంతకుముందు గన్ పార్క్ నుంచి గ్రేటర్ హైదరాబాద్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.

తరువాత జిహెచ్‌ఎంసి ఆఫీస్ ముందు ధర్నాచేసి కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చారు. వరదలల్లో జనం అల్లాడుతుంటే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. హైదరాబాద్ వరద బాధిత కుటుంబాలకు పది వేల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ నేపథ్యంలో జిహెచ్‌ఎంసి కార్యాలయం వద్ద తీవ్ర తోపులాట ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులను నాయకులను అరెస్టు చేసారు. కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి రావడంతో తీవ్రంగా ట్రాఫిక్ జాం అయింది.

# హెలికాప్టర్ సిద్ధం

**భద్రాద్రి కొత్తగూడెం** వరదలు పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు చర్యలు లో భాగంగా బూర్గంపాడు మండలం సారపాక ఐటిసి స్కూల్ లో జిల్లా కలెక్టర్ ప్రయాంక ఆత హెలికాప్టర్ సిద్ధం చేసారు. వరదల కారణంగా ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు హెలికాప్టర్ సేవలు అందించేందుకు ముందస్తు సేవలు నిమిత్తం సిద్ధం చేసారు.

# పోలాలలో ఇసుక మేటలు



**ములుగు** ములుగు జిల్లాలో కురిసిన భారీ వర్షాలు గోదావరి పరీవాహక ప్రాంతాల రైతులకు కన్నీళ్లను మిగిల్చాయి. ఎడతెరపిలేకుండా కురిసిన వర్షాలకు వరదలు రావడంతో పంటలు నీట మునిగి పొలాల్లో ఇసుక మేటలు వేశాయి. దీంతో రైతుల శ్రమ, పెట్టుబడి ఇసుకపాలైంది. పంట పరిశీలనకు వస్తున్న అధికారులకు పొలాలను చూపుతూ పరిహారం అందించి ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

**సాగుకు పనికిరాని పరిస్థితి** జిల్లాలో భారీ వర్షాలకు వరదలు వచ్చి పొలాల్లో ఇసుక మేటలు వేయడం వల్ల భూములు వ్యవసాయానికి పనికివచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ఒక్కో పొలంలో ఫీట్ నుంచి రెండున్నర ఫీట్ల వరకు ఇసుక మేటలు వేయడంతో పాటు మట్టి భారీగా చేరడం వల్ల పంటలు వేద్దామన్న రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

వీటిని తొలగించాలన్న ఒక్కో రైతుకు ఎకరాకు 50వేల నుంచి లక్ష రూపాయల వరకు ఖర్చు పెడితే తప్ప భూములు వ్యవసాయానికి పనికివచ్చే పరిస్థితి లేదు. పంట చేళ్ల పరిశీలనకు వచ్చిన అధికారులకు విజ్ఞప్తి చేయడంతో పాటు ఇసుక మేటలను తొలగించేందుకు సహకరించాలని కోరుతున్నారు. ఈ భూము లే తమకు ఆధారమని వ్యవసాయం తప్ప వేరే ప నులు తెలియవని ఇసుక త్వరగా తొలగించేందుకు సహాయం అందించాలని రైతులు కోరుతున్నారు..

# లక్కీ భాస్కర్‌గా వస్తున్న దుల్కర్




మలయాళం స్టార్ నటుడు అయిన దుల్కర్ సల్మాన్ ఇప్పుడు మిగతా భాషల్లో కూడా స్టార్ గా గుర్తింపు తెచ్చుకుంటున్నాడు. మొదటిసారి తెలుగులో ఒక డైరెక్ట్ సినిమా 'సీతారామం' చేసి ఆ సినిమాతో మంచి విజయం నమోదు చేసుకొని, మళయాళంలోనే కాకుండా మిగతా భాషల్లో కూడా తన సత్తా ఏంటో చాటాడు దుల్కర్. ఇప్పుడు ఇతను పాన్-ఇండియా స్థాయిలో అలరిస్తూ, తన తదుపరి సినిమా దర్శకుడు వెంకీ అట్లూరితో చేస్తున్నాడు. ఇది కూడా ఒక పాన్ ఇండియా సినిమానే. వెంకీ అట్లూరి ఇంతకు ముందు ధనుష్ తో చేసిన 'సార్' తో పెద్ద విజయం అందుకొని, అగ్ర దర్శకుల జాబితాల్లో చేరిపోయాడు. అలాగే అందులో ఒక మెసేజ్ కూడా ఉండటంతో ఆ చిత్ర విజయం వెంకీ కి దర్శకుడిగా మరింత ఖ్యాతిని తీసుకొచ్చింది. అది తెలుగు, తమిళంలో విజయ్ సాధిస్తే, ఇప్పుడు దుల్కర్ సల్మాన్ తో చేస్తున్న ఈ సినిమాతో తన ప్రతిభను పాన్-ఇండియా స్థాయికి తీసుకెళ్తున్నాడు వెంకీ అట్లూరి. 'సార్' సినిమాని నిర్మించిన, సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ దుల్కర్, వెంకీ కాంబినేషన్ సినిమాని కూడా నిర్మిస్తున్నారు. దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్ర పోషిస్తున్న ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో రూపొందిస్తున్నారు. ఈ చిత్రం ద్వారా వెంకీ అట్లూరి మరో విభిన్న కథాంశంతో మెప్పించడానికి సిద్ధమవుతున్నారు. 'నమ్మశక్యంకాని విధంగా ఉన్నత శిఖరాలకు చేరిన ఒక సాధారణ మనిషి కథ' గా ఈ చిత్రం రూపొందుతోందని చిత్ర నిర్మాతలు ఈ సినిమా కథ గురించి తెలిపారు. ఇప్పుడు ఈ చిత్రానికి 'లక్కీ భాస్కర్' ఒబీఞాఃరజీబీజీస అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు ప్రకటించారు. జాతీయ అవార్డు గ్రహీత జివి ప్రకాష్ కుమార్ సంగీతం, మరో జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు.

# బన్నీ సినిమాకు నో చెప్పిన శ్రీలీల..



ఇప్పుడంతా టాలీవుడ్‌లో శ్రీలీల నామమే జపం చేస్తున్నారు. తెలుగులో ఇప్పుడు రానున్న క్రేజీయెస్ట్ సినిమాలన్నింటిలో ఆమెనే కథానాయిక. వచ్చే ఏడాది వరకు చేతినిండా సినిమాలతో తెగ బిజీగా గడుపనుంది. ఇక ఇప్పుడు ఏ యంగ్ హీరోను తట్టిన శ్రీలీలనే హీరోయిన్‌గా కావాలని అంటున్నారట. అంత లక్కీ ఛార్మ్ అయిపోయింది ఈ కన్నడ సొగసరి. డెబ్యూ సినిమాతో బోటా బోటి మార్కులతో సరిపెట్టుకున్నా.. ధమాకాతో తిరుగులేని క్రేజ్ సంపాదించుకుంది. అందం, నటనే కాదు తన డ్యాన్స్‌లతోనూ అందరితో విజిల్స్ వేయించుకుంది. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీ పుష్ప-2 ఆఫర్‌ను తిరస్కరించిందని టాక్ నడుస్తుంది. పుష్ప-2 సినిమాలో ఓ ఐటెం సాంగ్ కోసం మేకర్స్ సంప్రదించగా శ్రీలీల సున్నితంగా వద్దని చెప్పేసిందట. దానికి కారణం కూడా లేకపోలేదు. కెరీర్ పీక్స్ స్టేజీలో ఉన్నప్పుడు ఐటెం పాట చేయడం రిస్క్ అని భావిస్తుందట. ఈ బ్యూటీ. అంతేకాకుండా ఐటెం సాంగ్ అంటే గ్లామర్ ఒలకబోయాల్సి ఉంటుంది. కానీ అది తన వల్ల కాదని నో చెప్పిందట. ఇందులో నిజమెంతుందో తెలియదు కానీ ఈ వార్త మాత్రం నెట్టింట తెగ వైరల్ అవుతుంది. దీనిపై పలువురు నెటిజన్లు సైతం పాట చేయకపోవడమే సరైన నిర్ణయం అని కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఆ మధ్య త్రివిక్రమ్ డైరెక్షన్‌లో బన్నీ, శ్రీలీల కలిసి ఓ యాడ్ చేశారు. యాడ్ చూసిన వాళ్లకు వీళ్ల పేయిర్ చాలా ఫ్రెష్‌గా అనిపించింది. భవిష్యత్తులో బన్నీతో సినిమా చేసే చాన్స్ కూడా వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఇక శ్రీలీల చేతిలో ప్రస్తుతం అరడజను సినిమాలకు పైగానే ఉన్నాయి. అందులో పెద్దది అంటే గుంటూరు కారం అనే చెప్పాలి. ఈ సినిమా గనుక క్లిక్ అయితే శ్రీలీల రేంజే మారిపోతుంది.

# బ్లూ కలర్ లెహంగాలో జాన్వీ కపూర్..

## క్యాట్‌వాక్‌తో ఆకట్టుకున్న క్యూటీ



న్యూఢిల్లీ: బాలీవుడ్ క్యూటీ జాన్వీ కపూర్ బ్లూ లెహంగాలో మెరిసిపోయింది. ఢిల్లీలో జరిగిన ఇండియా కౌటర్ వీక్ షోలో ఆమె ర్యాంప్ వాక్‌లో పాల్గొన్నది. అంతర్జాతీయ మేటి డిజైనర్ గౌరవ్ గుప్తా .. జాన్వీ లెహంగాను డిజైన్ చేశాడు. బ్లూ కలర్ డ్రెస్సులో జాన్వీ ఫుల్ జోష్‌లో కనిపించింది. చాలా స్టయిలిష్‌గా ఆమె క్యాట్‌వాక్ చేసింది.

హొయలు వొలికే లుక్స్‌తో .. షోలో అందర్నీ స్టన్ చేసింది. బ్లూ కలర్ లెహంగాలో జాన్వీ చాలా గ్లామరస్‌గా కనిపించింది. డిజైనర్ గౌరవ్ గుప్తా కూడా క్యాట్‌వాక్‌లో పాల్గొన్నాడు. కొత్త లుక్ కోసం జాన్వీ పెద్దగా మేకప్ వేసుకోలేదు. వెట్ హెయిర్‌స్టయిల్‌తో ఆమె షోలో పాల్గొన్నది. ప్రస్తుతం ఆ ఈవెంట్‌కు చెందిన ఫోటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి.

# బ్రో సినిమా విడుదలతో పవన్ అభిమానుల్లో జోష్



పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ సినిమా విడుదలవుతుందంటే ఆ కోలాహలమే వేరుగా ఉంటుంది. మరి మెగా ఫ్యామిలీ నుంచి ఇద్దరు హీరోలు ఒకేసారి తెరపై కనిపిస్తే మామూలుగా ఉంటుందా? థియేటర్లు దద్దరిల్లాల్సిందే. అలాంటి హడావిడి మధ్య విడుదలైంది 'బ్రో' చిత్రం. పవన్‌కల్యాణ్, సాయిధరమ్ తేజ్ హీరోలుగా సముద్రఖని దర్శకత్వం వహించిన ఈ చిత్రం తమిళంలో విజయవంతమైన వినోదాయ సిత్తం' చిత్రానికి రీమేక్. ఈ చిత్రానికి మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ స్క్రీన్‌ప్లే, మాటలు అందించడంతో అంచనాలు రెట్టింపు అయ్యాయి. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం రెండు తెలుగు రాష్ట్రాల్లోని థియేటర్లలో సందడి చేస్తోంది. అభిమానులు సందడి, సంబరాలు మొదలయ్యాయి. దానికి తగ్గట్టే ఓవర్సీస్ నుంచి మంచి టాక్ వచ్చింది. ఇది కంప్లీట్ పవర్‌స్టార్ స్టఫ్ అనీ, అభిమానులు పవన్ నుంచి ఏం కోరుకుంటారో అదంతా సినిమాలో ఉంది చెబుతున్నారు. ఫస్టాఫ్‌లో పవర్ స్వాగ్ అభిమానులకు ఫుల్ మీల్స్ అంటున్నారు. కామెడీ, పవన్ కళ్యాణ్ మేనరిజంతో ప్రథమార్ధం వినోదాత్మకంగా ఉందని, మొత్తంగా అయితే డీసెంట్‌గా ఉందని కామెంట్లు చేస్తున్నారు. ఆయన పాత సినిమాల్లో గెటప్‌లు, పాటలను సందర్భానుసారంగా తీసుకురావడం అభిమానులను ఉర్రూతలూగిస్తుందని చెబుతున్నారు. అయితే సెకెండాఫ్ కాస్త ల్యాగ్ ఉందని కామెంట్ చేస్తున్నారు. కొందరైతే ఇది పవన్ అభిమానుల కోసమేనని చెబుతున్నారు. ఎమోషనల్ సీన్స్ అంతగా ఆకట్టుకోవని అంటున్నారు. పాటలు, నేపథ్య సంగీతానికి మంచి మార్కులే పడుతున్నాయి. మామా అల్లుళ్ల బ్రోమాన్స్ బాగుందని కామెంట్స్ చేస్తున్నారు. సెకెండాఫ్ కాస్త స్లోగా నడిచిందట. కొందరైతే ఫస్టాఫ్‌కి 3.25 రేటింగ్ ఇచ్చారు. డైలాగ్స్, స్క్రీన్‌ప్లే రేసీగా ఉన్నాయని చెబుతున్నారు. మామ అల్లుళ్ల కాంబో అదిరిందని, ఇంటర్వెల్ బ్లాక్ సూపర్ అని ఆనందిస్తున్నారు అభిమానులు. పవన్‌కల్యాణ్ మోడ్రన్ ఆల్ట్రా స్టైల్‌లో అదరగొట్టారని ప్రశంసిస్తున్నారు.

# గదర్ సినిమాకు సీక్వెల్

## - గదర్-2తో వస్తోన్న సన్నీ డియోల్




సరిగ్గా ఇరవై రెండేళ్ల క్రితం బాలీవుడ్‌లో గదర్ సినిమా సృష్టించిన రికార్డుల అంతా ఇంతా కాదు. అప్పట్లో ఈ సినిమా పెను సంచలనమే సృష్టించింది. ఈ ఒక్క సినిమాతో సన్నీ డియోల్ పేరు మార్మోగిపోయింది. ఒక రోమ్ కామ్ సినిమా అప్పట్లోనే ఆ రేంజ్ కలెక్షన్లు సాధించిందంటే మాములు విషయం కాదు. ఇక అమీషా, సన్నీ డియోల్ కెమిస్ట్రీ కొన్నేళ్ల పాటు ప్రేక్షకులకు గుర్తిండిపోయింది. ౹ాజాగా ఈ సినిమాకు సీక్వెల్ తెరకెక్కింది. ఆగస్టు 11న విడుదల కాబోతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో తారా స్థాయిలో అంచనాలు న్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, గ్లింప్స్, టీజర్ సినిమాపై మంచి హైప్ తీసుకొచ్చాయి. తాజాగా మేకర్స్ ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేసింది. అయితే విడుదలైన 24 గంటల్లోనే 1 మిలియన్ వ్యూస్‌తో ఈ ట్రైలర్ దూసుకెళుతుంది. తొలిపార్టుకు సీక్వెల్ గా తెరకెక్కుతున్న ఈ సినిమా 1971లో జరిగిన ఇండో-పాకిస్తాన్ యుద్ధం నేపథ్యంలో జరుగుతున్నట్లు ట్రైలర్ చూస్తే తెలుస్తుంది. తండ్రీ కొడుకుల బంధం, యాక్షన్, దేశభక్తి, అన్ని కలగలిపి ఉన్న ఈ చిత్రాన్ని ఇండిపెండెన్స్ డే సందర్భంగా ఆగస్టు 11న విడుదల చేయనున్నారు. అనిల్ శర్మ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఉత్కర్ష్ శర్మ, అమీషా, సన్నీ డియోల్ ప్రధాన పాత్రలు పోషించారు. జీ స్టూడియోస్ తో కలిసి అనీల్ శర్మ స్వయ నిర్మాణంలో ఈ సినిమాను తెరకెక్కించాడు.

# బ్రిటిష్ సైన్యంతో పోరాడిని యోధుడిగా ధనుష్

## - కేప్టెన్ మిల్లర్ మూవీతో వస్తోన్న తమిళస్టార్



ఇప్పుడున్న సౌత్ హీరోల్లో అత్యంత వేగంగా సినిమాలు చేస్తున్నాడంటే అది ధనుష్ మాత్రమే. ఏడాదికి రెండు, మూడు రిలీజ్‌లు ఉండేలా పక్కాగా ఎ[illegible]లాన్ చేసుకుంటున్నాడు. అలా అని తన సినిమాలేం జనాల మీద ఊరికే రుద్దేలా ఉండవు. మంచి కథతో.. ఆసక్తి పెంచే కథనంతో ఆలోచించే విధంగా ఉంటాయి. ఇక తిరు, సార్ సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ వంద కోట్లు కొల్లగొట్టి తమిళ్‌లో టాప్ హీరో రేంజ్‌కు ఎగబాకాడు. ప్రస్తుతం ధనుష్ కేప్టెన్ మిల్లర్ అనే పీరియాడిక్ సినిమా చేస్తున్నాడు. అరుణ్ మాథేశ్వరణ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఇప్పటికే రిలీజైన పోస్టర్‌లు వీర లెవల్లో అంచనాలు క్రియేట్ చేశాయి. తాజాగా చిత్రబృందం ఈ సినిమా టీజర్‌ను రిలీజ్ చేసింది. ధనుష్ బర్త్‌డే సందర్భంగా అర్ధరాత్రి పన్నెండుగంటల సమయానికి ఈ సినిమా టీజర్ రిలీజైంది. కాన్సెప్ట్‌ను పెద్దగా రివీల్ చేయలేదు కానీ.. టీజర్ స్టార్టింగ్‌లో వాంటెడ్ అంటూ ధనుష్‌ను పట్టిస్తే పదివేల రూపాయలు నజరానా అని పోస్టర్‌ను చూపించారు. దాంతో బ్రీటీష్ సైన్యంపై ఎదురు తిరిగినందుకు ధనుష్‌పై కక్ష్య సారిస్తారని స్పష్టమైంది. టీజర్‌ను గమనిస్తే.. ఒక మారుమూల గిరిజన తండాపై ఇంగ్లీష్ సైన్యం దాడి చేస్తుంది. వాళ్లకు అడ్డుగా ధనుష్ ఎదురెళ్తాడు. ఒక విప్లవకారుడి మాదిరి వాళ్ళతో తలపడి విధ్వంసం సృష్టిస్తాడు. చేతికి దొరికిన ఆయుధంతో బ్రీటీష్ సైన్యాన్ని చీల్చి చెండాడాడు. స్వాతంత్రానికి ముందు జరిగిన కథ ఇది. దానికి తగ్గట్లే పీరియాడిక్ సెటప్‌లో విజువల్స్ అబ్బురపరిచేలా ఉన్నాయి. ధనుష్ రా, రస్టిక్ లుక్‌లో అదిరిపోయాడు. ఇక ఇన్నాళ్లు గ్లామర్ పాత్రలతో మెప్పించిన ప్రియాంకకు ఈ సారి చేతికి గన్ ఇచ్చి మంచి స్కోప్ ఉన్న రోల్ పడ్డట్లు తెలుస్తుంది. ఇక టాలీవుడ్ హీరో సందీప్ కిషన్, సాండల్ వుడ్ స్టార్ శివరాజ్ కుమార్ సైతం ఈ సినిమాలో కేవలం గెస్ట్ రోల్స్‌లో కాకుండా కథకు కీలకం కాబోతున్నట్లు తెలుస్తుంది. జీవి. ప్రకాష్ కుమార్ మ్యూజిక్ మాత్రం వీర లెవల్లో ఉంది. ముఖ్యంగా సిద్దార్థ నుని సినిమాటోగ్రఫి హై స్టాండర్డ్‌లో ఉంది. మొత్తంగా టీజర్ మాత్రం గూస్‌బంప్స్ తెప్పిచ్చింది. అరుణ్ మాతేశ్వరణ్ నుంచి ఈ రేంజ్ అవుట్ మాత్రం అస్సలు ఎక్స్‌పెక్ట్ చేయలేదు.

# సీక్వెల్ బాటలో ఇస్మార్ట్ శంకర్



నాలుగేళ్ల కిందట వచ్చిన ఇస్మార్ట్ శంకర్ టాలీవుడ్ బాక్సాఫీస్ దగ్గర సృష్టించిన రికార్డులు అంతా ఇంతా కాదు. అప్పటివరకు లవర్ బాయ్ పాత్రలతో మెప్పించిన రామ్.. ఒక్కసారిగా యాక్షన్ మోడ్‌లోకి దిగి తన యాక్షన్ ఏ రేంజ్‌లో ఉంటుందోనని చూపించాడు. ఎన్నో ఏళ్లుగా హిట్టుకు దూరమైన పూరీకి ఈ సినిమా తిరుగులేని కంబ్యాక్ అయింది. ఇక ప్రొడ్యూసర్‌ల పాలిట కామధేనువులా కనక వర్షం కురిపించింది.

టాలీవుడ్ మోస్ట్ ప్రాఫిటెబుల్ సినిమాల్లో ఇస్మార్ట్ శంకర్ కూడా ఒకటి. ఇక ఇప్పుడు దానికి సీక్వెల్ తెరకెక్కుతుంది. డబుల్ ఇస్మార్ట్ అంటూ రెండు వారాల కిందట సినిమా షూటింగ్ ప్రారంభమైంది. లైగర్ దెబ్బతో కొన్ని నెలలు సైలెంట్ అయిపోయిన పూరి.. మళ్లీ తిరిగి తన ఫామ్‌లోకి వచ్చేందుకు విశ్వ ప్రయత్రాలు చేస్తున్నాడు. ఈ సారి డబుల్ స్పీడ్‌తో కంబ్యాక్ ఇవ్వాలని కసితో ఉన్నాడు. ఇక ఇదిలా ఉంటే ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ కీలకపాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తుంది. ఇటీవలే ఆయన షూటింగ్ సెట్లో అడుగుపెట్టినట్లు కొన్ని ఫోటోలు వైరల్ అయ్యాయి. ఇందులో నిజమెంతుందో తెలియా లంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే. ఈ సీక్వెల్ సినిమాను కూడా పూరీ స్వీయ నిర్మాణంలో చార్మీతో కలిసి రూపొందిస్తున్నాడు. సీక్వెల్‌లో రామ్‌కు జోడీగా మీనాక్షీ చౌదరీ నటించనున్నట్లు టాక్.

## కబ్జాలు ఆక్రమణలే నేటి వరదలకు

# ప్రధాన కారణమా.?

- వరదలను, ప్రజల కష్టాలను గాలికి వదిలేసిన నాయకులు
- వరదల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 50 మంది చనిపోయారు
- చినుకు పడితే విశ్వనగరం చిత్తడి చిత్తడే
- వరదలపై ప్రభుత్వానికి దూరదృష్టి లోపించిందా.?
- కబ్జాలతో వెంచర్లు రావడమే నగరాలకు ముంపుకు కారణమా.?
- ఎఫ్ టీఎల్ లో అక్రమంగా శాశ్వత కట్టడాలలే వరదలకు మూలం
- డల్లాస్. సింగపూర్ అంటే ఇదేనా
- భాధ్యతగల ప్రజాప్రతినిధులు భాధ్యతా రాహిత్యం రాష్ట ప్రజల దౌర్భాగ్యం.





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గత వారం రోజులుగా కురిస్తున్న భారీ వర్షాలతో రాష్ట్రమంతా అతలాకుతలమైంది. చినుకు పడితే చిత్తడిగా మారే విశ్వనగరం పరిస్థితి ప్రతి సంవత్సరం షరా మాములుగా మారింది. రోడ్లు చెరువులుగా మారడం, కాలనీలు కుంటలుగా మారి ప్రజలు దిక్కుతోచని స్థితిలో కంటి మీద కునుకు లేకుండా దీనావస్థలో రోజులు గడుపుచున్నారు. వర్షా కాలానికి ముందే, ముందు జాగ్రత్తలు చేపట్టకుండా నిద్రమత్తులో ఉన్న రాష్ట్ర ప్రభుత్వానికి వర్షాలు, వరదల విషయంలో దూరదృష్టి లోపించడమే ఈ అనర్థాలకు కారణమని ప్రతిపక్ష పార్టీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణశాఖ హెచ్చరించినను రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టలేదని ప్రజలు మండిపడుతున్నారు. హైదరాబాద్‌ను డల్లాస్, సింగపూర్ చేస్తామని సీఎం కేసీఆర్ అండ్ కంపనీ గొప్పలు చెప్పుకుంటున్నట్లు సింగపూర్,డల్లాస్ అంటే ఇలాగే ఉంటాయా అని ఎద్దేవా చేశారు టీపీసీసీ సెక్రెటరీ ఎం ఆర్ శ్రీనివాసరావు. ముందు జాగ్రత్తలు చేపట్టి వరదలను పూర్తి స్థాయిలో నియంత్రించి నష్ట నివారణ చర్యలను చేపట్టక పోగా వరద పై బురద రాజకీయాలను చేస్తు నెపాన్ని ప్రతిపక్ష పార్టీలపై నెట్టే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని, భారీ వర్షాల వల్ల రాష్ట్రం అతలాకుతలంగా మారితే భాద్యతగల ముఖ్యమంత్రి భాధ్యతా రాహిత్యంగా ప్రగతిభవన్లో రాజకీయా కార్యక్రమాలలో తీరిక లేకుండా గడపడం రాష్ట్ర ప్రజల దురదృష్టమని పలువురు నాయకులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.రాష్ట్రంలో వందలాది కాలనీలు ముంపుకు గురైన్నాయని, లక్షలాధి మంది నిరాశ్రయులైనను ప్రభుత్వం మొద్దు నిద్ర వదలడం లేదని సహాయక చర్యలు చేపట్టి భాధితులకు సహాయక చర్యలను చేపట్టాల్సిన ప్రభుత్వం తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసుకుంటు ప్రజల దృష్టి మరల్చే ప్రయత్నం చేయడమేంటని, ఇప్పుడు తమకు రాజకీయాలు అవసరం లేదని,మానవత్వంతో సహాయ సహకారాలందిస్తే చాలని భాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంతో పోలిస్తే వర్షాలు తక్కవగా కురుస్తున్నప్పటికి అక్రమం ఆక్రమణలు, కబ్జాల మూలంగా పుట్టుకొస్తున్న వెంచర్ల మూలంగా వర్షం నీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడం వల్ల వరదల ఉధృతి పెరిగిందని, అక్రమణదారులు, కబ్జాకోరుల ధన ధాహానికి కారణమైన వరదలు తమను నిరాశ్రయులను చేస్తుందని భాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే అక్రమ వెంచర్లు దర్శనమిస్తున్నాయని చెరువులను బఫర్ జోన్లను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు



చేయడం వలనే ఈ పరిస్థితి దాపురించిందని ప్రతిపక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితికి కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే అని బహిరంగంగా ఆరోపిస్తున్నారు.

# 401 ఎకరాలకు గులాబీ స్కెచ్

- వామ్మో ఇంతటి 'భూ'తంత్రమా.?
- ఎమ్మెల్యేల, మంత్రి సహకారంతో
- ఎమ్మార్వో తీరుపై ప్రతిపక్ష నాయకుల ఆగ్రహం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మొన్నటి దాకా దేశంలో చక్రాలు తిప్పుతామని కేసీఆర్ భీషణ ప్రతిజ్ఞలు చేసేవారు. సర్కారు సొమ్ముతో చెక్కులు, ఇతరత్రా సొంత కార్యాలు చక్కపెట్టుకునేవారు. తర్వాత ఏమైందో తెలియదు గాని ఒక్కసారిగా ఆయన మనసు మహారాష్ట్ర వైపు మళ్లింది. ఎంతలా అంటే ఏకంగా అక్కడ మూడు సభలు నిర్వహించేంత, పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించేంత, కేసీఆర్ మహా మోజు ఇక్కడితో తీర లేదు. అది ఏకంగా వందల ఎకరాల భూములు కట్టబెట్టేంత వరకూ వెళ్లింది. హైకోర్టు మొట్టికాయలు వేస్తోంది. ఏంటి ఈ భూ తంత్రమని.? వెంటనే ఈ భూ సంతర్పణను ఆపేయాలని హుకుం జారీ చేసింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. పైగా అనుయాయులకు భారీగా భూములు కట్టబెడుతోంది. నిన్నా మొన్నటి వరకూ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై ఈ తరహా ఆరోపణ లుండేవి. అయితే తాజాగా హైదరాబాద్- విజయవాడ ప్రధాన రహదారి పక్కన తూప్రాన్‌పేట్- చౌటుప్పల్ మధ్య కాందిశీకులకు చెందిన 401 ఎకరాల భూమికి ఎసరు పెట్టేందుకు రంగం సిద్ధమైంది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో దాని విలువ రూ.600 కోట్ల పైనే. ఈ భూములకు సంబంధించి మేమే వారసు లమంటూ 70 ఏళ్ల తర్వాత మహారాష్ట్ర నుంచి వచ్చిన వ్యక్తులు రావడం వారికి అడ్డగోలుగా కట్టబెట్టేందుకు అధికారులు పోటీ పడుతుండటం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఈ విషయంలో ఓ మంత్రి, ఇద్దరు అధికార పార్టీ ఎమ్మెల్యేలు అధికారులపై ఒత్తిడి చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

### కాందిశీకుల భూమికి స్కెచ్..

విజయవాడ హైవే మీద చౌటుప్పల్ వద్ద టీఎస్ ఐఐసీ 400 ఎకరాల్లో పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేసింది. దీనిని ఆనుకునే కాందిశీకుల భూమి ఉంది. దీని విస్తీర్ణం 401 ఎకరాలు. అయితే మొదటి నుంచీ ఈ భూమి వివాదాల్లో ఉంది. ఈ వివాదాస్పద భూమిని కాజేసేందుకు అధికార పార్టీ నేతలు తెరవెనుక మంత్రాంగం నడిపిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. టీఎస్ ఐఐసీ ఏర్పాటు చేసిన పారిశ్రామిక పార్కులో ఇప్పటికే పలు పరిశ్రమలు వచ్చాయి. చుట్టూ రియల్ ఎస్టేట్ విస్తరించింది. 401 ఎకరాల్లో విస్తరించి ఉన్న కాందిశీకుల భూమి మొత్తం కొండలు గుట్టలే అయినప్పటికీ అధికార పార్టీ నేతలు దీని మీదక కన్ను వేశారు. అయితే ఈ భూమికి కాజేసేందుకు ఎక్కడో ఉన్న వారసులను తెర మీదకు తెచ్చినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారి ద్వారానే కథను నడిపిస్తున్నారని తెలుస్తోంది. టీఎస్ ఐఐసీ ఏర్పాటు చేసిన పారిశ్రామిక పార్కు కోసం సేకరించిన భూములకే రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ.65 లక్షల చొప్పున పరిహారం చెల్లించింది. ఇప్పుడు చుట్టుపక్కల భూములు కనీసం ఎకరా రూ.కోటిన్నర పలుకుతున్నాయి.

### నిషేధిత జాబితా నుంచి తొలగించాలని ఒత్తిడి..

వాస్తవానికి ఈ ప్రాంతంలో ఉన్న కాందిశీకుల భూమి వాస్తవ విస్తీర్ణం 401 ఎకరాలు. ఆ భూమి దేశ విభజన సమయంలో పాకిస్థాన్‌కు వెళ్లిపోయిన మీర్జ మక్సూద్ అలీఖాన్‌దని ఇక్కడి ప్రజలు చెబుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపూర్ పరిధిలో ఈ భూమి ఉంది. పాకిస్థాన్‌ను వదిలిపోయిన వారి భూములను అక్కడి ప్రభుత్వం భారత్ నుంచి వలస వచ్చిన వాళ్లకు కేటాయించింది. భారత్‌ను వదిలిపోయిన వారి భూములను పాకిస్థాన్ నుంచి వచ్చిన కాందిశీకులకు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం అప్పట్లో నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 1950లో కాందిశీకుల ఆస్తి చట్టాన్ని తీసుకొచ్చింది. ఆ చట్టం కింద అలీఖాన్ వదిలి వెళ్లిన భూముల్లో 401 ఎకరాలను కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్ నుంచి భారత్‌కు వచ్చిన రెండు కుటుంబాలకు 1952లో కేటాయించింది. ఆ రెండు కుటుంబాలు మహారాష్ట్రలోని కొల్హాపూర్, కల్యాణ్ ప్రాంతాల్లో స్థిరపడ్డాయి. కల్యాణ్‌లో ఉంటున్న రాధాబాయి కుటుంబానికి 141 ఎకరాలు, కొల్హాపూర్‌లో ఉంటున్న తహిల్మిల్ కుటుంబానికి 260 ఎకరాల భూమిని కేంద్రం కేటాయించింది. అలీఖాన్ భూములు మొత్తం కొండలూ గుట్టలు కావడంతో ఆ రెండు కుటుంబాలు హైదరాబాద్‌కు వచ్చి ఆ కొండల్లో తమ భూములకు హద్దులు పెట్టించుకొనేందుకు ఆసక్తి చూపలేదు. అయితే, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు తమ బాధ్యతగా వారి పేర్లను 401 ఎకరాలకు రికార్డుల్లో ఎక్కించేశారు. ఈ 70 ఏళ్లుగా ఆ కుటుంబాల నుంచి ఈ భూములు మావి అని వచ్చిన వారు లేరు. కనీసం ఒక రూపాయి భూమి శిస్తూ చెల్లించలేదు.

### ఆ తర్వాత కథ మారింది..

కాందిశీకుల ఆస్తుల చట్టం 1950లో వచ్చింది. ఆ తర్వాత వ్యవసాయ భూ గరిష్ఠ పరిమితి చట్టం 1975లో అమల్లోకి వచ్చింది. రెండు కుటుంబాలకు ఈ చట్టం వర్తింపజేస్తే 141 ఎకరాలు, 260 ఎకరాల చొప్పున ఇచ్చిన భూమిలో 1975 నాటికి ఉన్న వారసుల సంఖ్యను బట్టి వందల ఎకరాలు భూగరిష్ఠ పరిమితి చట్టం కింద తిరిగి ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉంటుంది. కనీసం ఆ చట్టం కింద పోగా మిగిలింది మాకు అప్పగించాలని అడిగిన వారు కూడా లేరు. ఈ నేపథ్యంలో ఆ భూముల్ని రక్షించే క్రమంలో ఉమ్మడి రాష్ట్రంలో గత ప్రభుత్వాలు ఈ భూముల సర్వే నంబర్లను ఎవరికీ రిజిస్ట్రేషన్ చేసేందుకు వీల్లేకుండా నిషేధిత జాబితాలోకి చేర్చాయి. ఇప్పుడు ఈ భూముల్ని స్వాహా చేయడానికి ఇదే పెద్ద అడ్డంకిగా మారింది. తాజాగా పాకిస్థాన్ నుంచి వలస వచ్చిన ఆ రెండు కుటుంబాలకు తామే వారసులమంటూ కొందరు వ్యక్తులు అధికారులను ఆశ్రయించారు. వారు అసలైన వారసులా? కాదా? అన్నది ఇంకా నిర్ధారణ కాలేదు. వారసులు నిజమో కాదో తేల్చమంటూ యాదాద్రి కలెక్టరు మహారాష్ట్రకు చెందిన అక్కడి కలెక్టర్లు ఇద్దరికీ లేఖ రాయగా, ఇంకా సమాధానం రాలేదు. ఈ లోగా ఆ 401 ఎకరాలను నిషేధిత జాబితాలోంచి తొలగించాలంటూ కలెక్టర్‌పై కొందరు అధికార పార్టీ నేతలు ఒత్తిడి తెస్తున్నట్లు తెలిసింది.

### కలెక్టర్ అనుమతులు లేకుండానే తేల్చేసిన తహసీల్దార్

అలీఖాన్ భూములను 1951 జూలై 30న కాందిశీకుల భూమిగా ప్రకటించారు. భారత పునరావాస మంత్రిత్వ శాఖ అందులో 401 ఎకరాల భూమిని 1954లో రెండు కాందిశీక కుటుంబాలకు కేటాయించింది. సర్వే నంబరు 115, 123, 137, 141, 267లో 141.14 ఎకరాలు కల్యాణ్‌కు చెందిన రాధాభాయికి కేటాయించింది. సర్వే నంబరు 114లో 260.12 ఎకరాలను కొల్హాపూర్‌కు చెందిన తహిల్మిల్‌కు కేటాయించింది. అప్పటి నుంచి రెవెన్యూ అధికారులు వారి పేర్లను రెవెన్యూ రికార్డుల్లో అప్‌డేట్ చేస్తూ వచ్చారు. 1955-58 నాటి చెస్సాల పహాణీలోని పట్టేదార్ యజమాని కాలంలో వారి పేర్లు నమోదు చేశారు. తాజాగా వచ్చిన ధరణి రికార్డుల వరకు వారి పేర్లే నమోదవుతూ వచ్చాయి.

వాళ్లిద్దరూ ఎన్నడూ ఈ భూముల దగ్గరకు రాలేదు. భూమి శిస్తు చెల్లించలేదు. స్వాధీనమూ చేసుకోలేదు. అనంతర కాలంలో వాళిద్దరూ చనిపోయారు. ఇటీవల వారసులమని వచ్చిన వ్యక్తులు ఆ భూమిని వేరే వాళ్లకు కట్టబెట్టేందుకు వీలుగా ఒప్పందం చేసుకొని, దాన్ని రిజిస్టర్ కూడా చేశామని చెబుతున్నారు. తాము రా?ధాబాయి వారసులమని కల్యాణ్ ప్రాంత కోర్టు నుంచి, తహిల్మిల్ వారసులమని కొల్హాపూర్ కోర్టు నుంచి ధ్రువీకరణ ఆదేశాలు తీసుకొచ్చారు.

తమకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలని, ఫౌతి (వారసత్వ నమోదు) అమలు చేయాలని చౌటుప్పల్ మండల తహసీల్దారును కోరారు. కోర్టు ఆదేశాలు నిజమైనవా.? కాదా.? అన్నది తేల్చేందుకు యాదాద్రి కలెక్టర్ 2019 ఫిబ్రవరిలో కళ్యాణ్, కొల్హాపూర్ కలెక్టర్లకు లేఖ రాశారు. ఇప్పటికీ ఆ లేఖకు సమాధానం రాలేదు. దీంతో వచ్చిన వారు రాధాబాయి, తహిల్మిల్ వారసులేనా అనే అనుమానం కూడా కలుగుతోంది. ఈసారి కలెక్టర్‌తో సంబంధం లేకుండా ఈ ధ్రువ పత్రాలు సరైనవేనని చౌటుప్పల్ తహసీల్దార్ తేల్చేయడం విశేషం.

## అభివృద్ధి అంటే ఫ్లై ఓవర్లు కాదు, బస్తీలను కూడా బాగు చేయాలి: కిషన్ రెడ్డి

- నగరంలోని యూసుఫ్ గూడను పరిశీలించిన కేంద్ర మంత్రి
- నిజమైన హైదరాబాద్ ను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శ
- 80 శాతం నిధులు వస్తున్నా 8 శాతం ఖర్చు చేయడం లేదన్న కిషన్ రెడి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) : కేంద్ర పర్యాటక శాఖ మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి ఈ రోజు హైదరాబాద్ లోని వర్ష, వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. యూసుఫ్ గూడలో పొంగిపొర్లుతున్న నాలాలు, రోడ్లను పరిశీలించిన ఆయన సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అభివృద్ధి అంటే ఫ్లైఓవర్లు కాదు, బస్తీలను కూడా బాగు చేయాలన్నారు. హైదరాబాద్ నుంచి 80 శాతం నిధులు వస్తున్నా 8 శాతం కూడా వినియోగించడం లేదన్నారు. నగరంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బ తిందన్నారు. పూడిక తీయకపోవడంతో రోడ్లపై మురుగు పారుతోందని, బస్తీల్లోని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సీవరేజ్ బోర్డు నిధుల కొరతతో ఇబ్బంది పడుతోందని, కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా ఇవ్వ డం లేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రభుత్వ పెద్దలు హైటెక్ సిటీ, మాదాపూర్ కే డబ్బులు ఖర్చు చేస్తున్నారు తప్పితే బస్తీలను పట్టించుకోవడం లేనద్నారు. నిజమైన హైదరాబాద్ పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు.

## మా అంతర్గత వ్యవహారాల్లో

# జోక్యం చేసుకోవద్దు.

- మిజోరం సర్కారుకు మణిపూర్ సీఎం హెచ్చరిక



ఇంఫాల్ (ప్రశ్న న్యూస్): పొరుగురాష్ట్రం మిజోరంపై మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ మండిపడ్డారు. తమ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి జోరం తంగాను హెచ్చరించారు. మణిపూర్ హింసతో తీవ్రంగా ప్రభావితమైన కుకీ వర్గానికి సంఘీభావంగా మిజోరంలో ర్యాలీ నిర్వహించారు. దీనికి సీఎం జోరం తంగా హాజరయ్యారు. దీనిపై బీరెన్‌సింగ్ స్పందిస్తూ.. తాము ఎవరికీ భయపడబోమని, అక్రమ చొరబాటుదారులను రాష్ట్రం నుంచి తరిమేస్తామని స్పష్టం చేశారు. కుకీ తెగకు తమ ప్రభుత్వం వ్యతిరేకం కాదన్నారు.

## విజయవాడ-హైదరాబాద్ మధ్య

# తగ్గిన మున్నేరు ఉధృతి...

- మొదలైన రాకపోకలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) భారీ వర్షాలకు ఎన్టీఆర్ జిల్లాలో మున్నేరు వాగు ఉగ్రరూపం దాల్చడం తెలిసిందే. దాంతో, విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఐతవరం వద్ద మున్నేరు ఉప్పొంగడంతో రహదారిపై వరద నీరు ప్రవహించింది. దాంతో పోలీసులు వాహనాల రాకపోకలు నిలిపివేశారు. ఇప్పుడు ఐతవరం వద్ద మున్నేరు ప్రవాహ తీవ్రత తగ్గడంతో తాజాగా, ఆ మార్గంలో వాహనాల రాకపోకలు మొదలయ్యాయి. వాహనాలు వెళ్లేందుకు పోలీసులు అనుమతి ఇచ్చారు. పోలీసులు దగ్గరుండి వాహనాలను ముందుకు పంపిస్తున్నారు. నిన్న సాయంత్రం నుంచి ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపోవడం తెలిసిందే. గత 24 గంటలుగా వాహనాలను పోలీసులు నందిగామ నుంచి మధిర మీదుగా విజయవాడకు మళ్లించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588